
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 297 | ది. 6-2-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 297 | Date : 6-2-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# తిరుమల లడ్డూ విషయంలో వైసీపీది మహాపాపం

- శ్రీవారి పవిత్రత దెబ్బతీసేందుకే కుట్ర
- కల్తీ నెయ్యి సరఫరాపై 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు
- భగవంతుడు అంటే లెక్క లేదు...హిందూమతం పట్ల విశ్వాసం లేదు
- ఈ వ్యవహారాన్ని వదిలి పెట్టం...దోషులపై చర్యలు తీసుకుంటాం
- కల్తీ వ్యవహారంలో తప్పును అంగీకరించకపోగా క్లీన్ చిట్ అంటూ తప్పుడు ప్రచారం
- కరడు గట్టిన నేరస్తులే అసత్యాన్ని నమ్మించే ప్రయత్నిం చేస్తారు
- ఎన్డీఏ కూటమి హిందువుల సెంటిమెంట్‌ను పరిరక్షిస్తుంది
- కూటమి తరపున ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంతో డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రత దెబ్బతీయాలనేదే అసలైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భగవంతుడు అంటే లెక్క లేదు... హిందూమతం అంటే విశ్వాసం లేదని, కల్తీ నెయ్యి వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. తిరుమల లడ్డూ విషయంలో గత పాలకులు మహా పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రులు లోకేష్, సత్యకుమార్, పార్థసారధి, ఆనం రామనారాయణరెడ్డి, కేశవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారం ప్రజలు, భక్తుల మనోభావాలకు సంబంధించింది. గత పాలనలో శ్రీవారి ప్రసాదం విషయంలో అపచారం చోటు చేసుకుంది. ఏడు కొండలవాడికి రెండు కొండలు చాలు అని నాడు అన్నారు. గత పాలనలో తిరుమల విషయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ చాలా స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించారు. లక్షల మంది భక్తులకు అదే కల్తీ నెయ్యిని వాడిన లడ్డూను ప్రసాదంగా ఇచ్చి గత పాలకులు మహా పాపానికి పాల్పడ్డారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలంటేనే భక్తులు భయపడిన పరిస్థితి. మానసికంగా ఇబ్బందులు పడ్డారు. 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఉద్దేశపూర్వకంగా అక్రమాలు చేయడానికే గత పాలకులు నాటి నివేదికను దాచేశారు. గతంలో పని చేసిన చైర్మన్ పీఏ రూ.4 కోట్ల డబ్బులు లంచంగా తీసుకున్నారు"అని సీఎం వెల్లడించారు.

**నాడు తెలిసే తప్పు చేసి..నేడు ఎదురు దాడి..** "అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో ప్రక్షాళన చేయటంలో భాగంగా తిరుమల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకున్నాం. నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిల్లు తీయించాం. శాంపిల్లు తీసి ఎన్డీడీబీకి పంపాం. ఇక సిట్ నివేదిక చూస్తే అన్ని రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యి తయారు చేసినట్టు వెలుగు చూసింది. భగవంతుడు అంటే లెక్కలేని తనంగా వ్యవహరించారు. హైందవం పట్ల జగన్ కు విశ్వాసం లేదు. తిరుమల లడ్డూ విషయంలో దుర్మార్గం, మహాపాపం చేశారు. చరిత్రలో శ్రీవేంకటేశ్వర స్వామితో ఎవరూ ఆటలాడుకోలేదు. బ్రిటీషర్లు కూడా సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించారు. వాళ్లకంటే హీనంగా గత పాలకులు వ్యవహరించారు. నాడు లడ్డూ కల్తీకి పాల్పడిందే కాక ఇప్పుడు మళ్లీ ఎదురుదాడి చేసి, జరిగిన ఘటనను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ నివేదికలో కల్తీలేదని ఎక్కడా నిర్ధారించలేదు. కరడు గట్టిన నేరస్తులు అసత్యాన్ని ఎలా నమ్మించాలో ప్రయత్నిస్తారు. ఇప్పుడు వైసీపీ అదే పని చేస్తోంది. ఏ ల్యాబ్‌లో అయినా ఒకే తరహా నివేదిక వచ్చింది. టీటీడీ బోర్డు చైర్మన్ కు, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ నిర్ణయాలు జరిగాయి. ఇప్పుడు వాళ్లే ఎదురు దాడి చేస్తున్నారు. దౌర్జన్యం, రౌడీయిజం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. గత పాలనలో అంతర్వేది రథం తగలబెడితే, రామతీర్థంలో విగ్రహం ధ్వంసం చేస్తే చర్యలు తీసుకోకుండా తిరిగి మాపైనే ఆరోపణలు చేశారు. బూతులు తిట్టినా భరించాను. వారు ఏం చేసినా నిస్సహాయంగా మిగిలిపోవాలా? నాడు వివేకానందరెడ్డిని హత్య చేసి నాపై ఆరోపణలు చేశారు. ఇప్పుడు శ్రీవారి ప్రసాదం కల్తీ చేసి మళ్లీ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. భక్తుల విశ్వాసం, నమ్మకంపైనా దాడి చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మండిపడ్డారు.

**పరకామణి చోరీని సెటిల్మెంట్లు చేస్తారా?..** "జగన్ మోహన్ రెడ్డికి వేంకటేశ్వరస్వామిపై భక్తి ఉంటే డిక్లరేషన్ పై ఎందుకు సంతకం పెట్టలేదు.? అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా డిక్లరేషన్ పై సంతకం చేశారు. టీటీడీ నిబంధనల ప్రకారం అన్యమతస్తులు డిక్లరేషన్ పై సంతకం చేయాల్సిందే. డిక్లరేషన్ ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరించిన వ్యక్తులు మాపై నిందారోపణలు వేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన దోషులు ఎవరైనా, ప్రజల మనోభావాలతో ఆడుకున్న వారిని ఉపేక్షించే సమస్యే లేదు. మానవ సేవే..మాధవ సేవ అంటాం. అలాంటి ఆ భగవంతుడి ప్రసాదాన్నే కల్తీ చేశారు.

# పుర పోరు...ప్రచార హోరు

- పురపాలక ఎన్నికల బరిలో 12,993 మంది
- 6,701 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్
- ఓటర్లకు ముందస్తుగానే నగదు పంపిణీ
- ప్రచారంపై దృష్టి సారించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు
- పురపాలక పరిధిలో జోరుగా ప్రచారం
- ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలు, తాయిలాలు



**(ఇస్కా రాజేష్ బాబు, వార్తా ప్రభ ప్రత్యేక ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. హైదరాబాద్ నగర శివారు మున్సిపల్ ఎన్నికల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఈ కార్పొరేషన్లలో విజయావకాశాలు జీహెచ్ఎంసీపై పరోక్ష ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా శివారు పట్టణాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ రసవత్తరంగా సాగుతోంది. సాధారణ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాన పార్టీలతో పాటు అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అభ్యర్థులు ముందస్తుగానే డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు అంతర్గతంగా కుల సంఘాలు, మహిళా, యువజన సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ మద్దతు ప్రకటించాలని కోరుతున్నారు. తమ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, నేతలు చేసిన సేవలతో పాటు తాము వార్డుల అభివృద్ధికి చేపట్టనున్న కార్యాచరణ ప్రణాళికలను వివరిస్తూ ఓటర్లు ఆశీర్వదించాలని అడుగుతున్నారు. రాష్ట్రంలోని 2,996 వార్డులకు12,993 మంది పోటీలో నిలిచారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి పలు ప్రయత్నాలు చేస్తోంది. లోక్సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ఇన్చార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని తెలిపింది. అంతేకాకుండా తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతో పాటు ఇన్చార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. బుధవారం నామినేషన్ ఉపసంహరణ చివరి రోజు కావడంతో అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బుజ్జగింపులు, అలకలు, తోపులాటలు, ధిక్కరణలు, బెదిరింపుల పరిస్థితి నెలకొంది. అన్ని ప్రధాన పార్టీలకూ తిరుగుబాట్ల బెడద తాకింది. అయినప్పటికీ ప్రజాపతినిధులు, నాయకులు అతికష్టమ్మీద చాలా మందిని ఉపసంహరించుకునేలా చేసినప్పటికీ మొరాయించిన కొంతమంది స్వతంత్రులుగానే పోటీలో మిగిలారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తంగా ఉపసంహరణ పర్వం ముగిసిన తర్వాత 2,996 వార్డులకు 12,993 మంది పోటీలో నిలిచారు. చివరి రోజు కావడంతో 6,701 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పలు ప్రాంతాల్లో ఒకే వార్డుకు ఒకే పార్టీ నుంచి నలుగురైదుగురు పోటీ పడటంతో అనేక చోట్ల నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**పథకాలే అస్త్రంగా ముందుకు :** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారాయి. ఇటీవల నగర, పురపాలికలకు నిధులొచ్చాయని, వాటితో మౌలిక వసతులు కల్పిస్తున్నామని డివిజన్లు, వార్డుల్లో అభ్యర్థులు వివరిస్తున్నారు. గెలిపిస్తే అభివృద్ధి మరింత పుంజుకుంటుందని హామీ ఇస్తున్నారు. 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ప్రచారం ఎక్కుపెడుతోంది. గత పాలనలో చేసిన అభివృద్ధిని చెబుతూ ప్రజల ఆదరణతో గెలవాలని ఆ పార్టీ చూస్తోంది. ఇప్పుడు నిరుద్యోగం ప్రబలిందని, ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదని చెబుతున్నారు. పుర ఛైర్మన్, నగర మేయర్ పీఠాలే లక్ష్యంగా నేతలు వ్యూహ్యాలు రచిస్తున్నారు. నగరాలు, పట్టణాలకు 16వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రమే విడుదల చేస్తోందని బీజేపీ ఓటర్లకు వివరిస్తోంది. అమృత్, రూర్బన్తో పాటు ఇతర సంక్షేమ పథకాలతో కలిగే ప్రయోజనాలను నేతలు ప్రస్తావిస్తున్నారు. మన ఇందూరు - మన మేయర్ అనే నినాదంతో నగరపాలికలో ప్రచారాలు ముందుకు సాగుతున్నారు.

# సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ మినహాయింపు

- ప్రతీ ఎకరాకు తాగునీరు అందేలా సాగు నీటి సంఘాలు కృషి
- అనంతపురం జిల్లాను పండ్ల తోటల వనంగా మార్చిన ఘనత ఎన్డీఏదే
- రాయలసీమ ఎత్తిపోతల పేరిట మభ్యపెట్టే ప్రయత్నాలు
- సాగునీటి సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఏపీని సమర్థ పాలన, నిర్దిష్ట ప్రణాళికలతో రైతు సానుకూల రాష్ట్రంగా మార్చామని స్పష్టం చేశారు. గురువారం అమరావతిలోని నేలపాడు వద్ద ఉన్న పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన నీరు-ప్రగతి, జల హారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ...."మన జీవన విధానంలో నీరు చాలా ముఖ్యం. రాయలసీమలో ఊట కాల్వలు ఉండేవి. వాటిలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు పండేవి. కాలక్రమంలో నీటిపై నిర్లక్ష్యంతో సమస్యలు వచ్చాయి. సీమ ఎడారిగా మారుతుందని చాలామంది అనేవారు. సీమను రతనాల సీమ చేయాలని ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నీరు-చెట్టు వంటి కార్యక్రమాలు చేపట్టాం. భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు సహా అనేక కార్యక్రమాలు చేపట్టాం. దేశంలోనే తక్కువ వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లాగా ఉన్న అనంతపురం నేడు పండ్ల తోటల వనంగా మారిందంటే అందుకు ప్రభుత్వ దూరదృష్టే కారణం. ఒక్క ఏడాదిలోనే 10 లక్షల ఇంకుడు గుంతలు తవ్వాం. మైక్రో ఇరిగేషన్ కింద 90 శాతం సబ్సిడీ ఇచ్చి పండ్ల తోటలకు శ్రీకారం చుట్టాం. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది. భవిష్యత్ లో సీమకు బంగారు భవిష్యత్ ఉంటుంది.


## దేవదాయ - ధర్మదాయ శాఖ

### చేపల చెరువు లీజు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ - ధర్మదాయ శాఖ, కృష్ణాజిల్లా, నందివాడ (మండలం), పెదవిరివాడ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానంనకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగిన ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు దాఖలా మొత్తం య. 17-04 సెంట్ల చేపల చెరువులయందు చేపలు వేసి పెంచుకొనుటకుగాను లీజు లైసెన్స్ హక్కు ది. 7-2-2026 తేది నుండి ది. 6-02-2029 వరకు అనగా 3 సంవత్సరములు లీజు కాలపరిమితికి గాను ది. 6-2-2026 తేది శుక్రవారం సాయంత్రం 03:00 గంటలకు పెదవిరివాడ గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానం నందు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణాధికారిచే బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

| వ.నెం. | చెరువు వున్న గ్రామము | ఆర్.ఎస్.నెం. | విస్తీర్ణం | ధరావత్తు | లీజు కాలము |
|---|---|---|---|---|---|
| 1. | పెదవిరివాడ | 150 | 11-62 | 50,000 | ది. 7-2-2026 నుండి |
| 2. | పెదవిరివాడ | 144/3 | 2-46 | 10,000 | ది. 6-2-2029 వరకు |
| 3. | పెదవిరివాడ | 143/2 | 2-96 | 10,000 | 3 సం॥లు |
| | | | **17-04** | | |

**ముఖ్యమైన షరతులు**

1. ఈ వేలంపాట దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుగుచున్నది.
2. పాటను ఏ కారణంచేతనైన నిలుపుదల చేయుటకు వాయిదా వేయుటకు అధికారులకు అధికారము కలదు. రెవెన్యూ దేవదాయశాఖ జి.ఒ.నెం. 426 తేది. 9-11-2015 ప్రకారము ప్రతి సంవత్సరము 10% పెంపుదల ప్రకారము పాట మొత్తం చెల్లించు నిర్ణయం.
3. పాటదారుడు రూ. 50,000/-లు ధరావత్తుగా చెల్లించి రూ. 5,00,000/- కిమ్మత్తు గత ఏదైనా స్థిరాస్థి ఒరిజినల్ దస్తావేజులతో పాటు వారియొక్క ఆధార్ కార్డు నకలు సమర్పించి పాట పాల్గొను నిర్ణయం.
4. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడు హెచ్చుపాట మొత్తమును చెల్లించి తగు రశీదు పొందు నిర్ణయం. అట్లు చేయని యెడల హెచ్చుపాట దారుని ధరావత్తు అపరాధ రుసుం క్రింద సంస్థ పేరున జమచేసుకొని తిరిగి వేలంపాట నిర్వహించబడును.
5. హెచ్చుపాటదారుడు ప్రతి సంవత్సరము ముందస్తుగా పాట మొత్తంను చెల్లించు నిర్ణయము.
6. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప మిగిలిన ధరావత్తు తప్ప మిగిలిన ధరావత్తులు తిరిగి ఇవ్వబడును. హెచ్చుపాటదారుడు రెవెన్యూ శిస్తును సంస్థ పేరున పాటదారే చెల్లించు నిర్ణయం.
7. సంస్థకు బకాయిలు వున్నవారు వేలం పాటనందు పాల్గొనుటకు అనర్హులు.

**మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.**

పెదవిరివాడ
తేది : 21-01-2026

శ్రీ తాడిపత్రి సురేష్
చైర్మన్ మరియు
ధర్మకర్తల మండలి సభ్యులు

ఇట్లు
సం॥ కందుల వేణుగోపాలరావు, బి.కాం.
కార్యనిర్వహణాధికారి,
నందివాడ



In the court of the XIII Addl district and sessions judge at Vijayawada
I.A No: 769/2025
&
I.A No: 771/2025
&
I.ANo: 770/2025

In O.S No: 266/2011

Between:-
Uppalapati Satyanarayana Raju and 9 others
............ Petitioners/ Plaintiffs
And
Smt. Datla Sitabangaram @sita and 12 others
...Respondents / defendants

To,
13th Respondent / Defendent:-
Palite Subbarao,
S/o RajaRao, aged about 44 years,Properties, R/o Ist line ending SRWA 102, Srinagar Colony, Vijayawada-11.

పైనెంబరు I.A No: 769/2025 & I.A No: 711I2015& I.ANo: 770/2025, 9 వ రెస్పాండెంట్/ డిఫెండెంట్ కు లీగల్ గా వారసుడుగా చేర్చమని పిటీషన్ వేయగా 13వ రెస్పాండెంట్/ డిఫెండెంట్ నోటీసులు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రత్యుమ్నాయ సర్వీసు గా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున పైకోర్టులో నందు 13వ రెస్పాండెంట్/డిఫెండెంట్ హాజరు నిమిత్తం ది. 13-02-2026న ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వారి న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై అభ్యంతరము ఏమైన ఉన్న యడల తెలియజేయ గలరు లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 13/02/2026
ఇట్లు :-
టి.వి నవకుమార్, అడ్వకేట్,
గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్ : 9440109153


# వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుండి 28 వరకూ జనాభా లెక్కల సేకరణ:సిఎస్



**అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నుండి 28 వరకూ జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ-2027పై గురువారం ఎపి సచివాలయంలో రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం(ఎస్ఎల్సిసి)ఆయన అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రకియ సజావుగా జరిగేందుకు ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తుచ తప్పక పాటించి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అన్నారు. జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక ఐఇసి మెటీరియల్ ను ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని అన్నారు. అంతేగాక ఎన్నికల సమయంలో వలె నిర్దిష్ట కాలపరిమితిలో చేయాల్సిన పనులపై ప్రత్యేకంగా బుక్లెట్ ను ప్రచురించి జిల్లాలకు పంపాలని సిఎస్ విజయానంద్ సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,జనాభా లెక్కల రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రజల్లో తగిన అవగాహన కల్పించి వారికి సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల పరంగా ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయి అధికారులు సిబ్బందికి ఆయా శాఖలు తగిన ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు.

# అక్రమ మద్యం రహిత రాష్ట్రంగా ఘనత సాధించిన ఏపీ : మంత్రి రవీంద్ర

## -నవోదయం 2.0 కింద నిరంతర నిఘా



**అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** నవోదయం 2.0 కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌ను అక్రమ మద్యం తయారీ (ఇలిసిట్ డిస్టిలేషన్) రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్రమ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం, భద్రతకు కలిగే నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని 2025 ఫిబ్రవరిలో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించామని, సమన్వయంతో కూడిన కఠిన చర్యల ఫలితంగా 2025 డిసెంబర్ నాటికి రాష్ట్రం ఐడీ రహితంగా నిలిచిందని మంత్రి చెప్పారు. అయితే ఇదే స్థాయిలో నిరంతర నిఘా కొనసాగించాల్సిన అవసరం ఉందని, అలవాటు పడిన నేరస్తులను పునరావాసం ద్వారా మళ్లీ నేరాల వైపు వెళ్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ఆదాయ పనితీరును సమీక్షించిన మంత్రి, ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఆదాయం కంటే ప్రజా సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎక్సైజ్ పాలసీ 2025--28 కింద బార్ల కేటాయింపులపై స్పందిస్తూ, ఓపెన్ కేటగిరీలో 840 బార్లు, గీతా కులాలకు 84 బార్లు నోటిఫై చేసినట్లు తెలిపారు. 2025 ఆగస్టు, సెప్టెంబర్‌లో జరిగిన తొలి రెండు దశల్లో 625 బార్లు కేటాయించగా, గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మూడో దశ డ్రాలో 194 బార్లు కేటాయించినట్లు చెప్పారు. మిగిలిన 107 బార్లను త్వరలోనే మళ్లీ నోటిఫై చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అబ్కారీ, గనుల శాఖముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ చామకూరి శ్రీధర్, అదనపు కమిషనర్ ఎం. దేవకుమార్, ఏపీఎస్‌బీసీఎల్ జనరల్ మేనేజర్ అనసూయ దేవి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా 17 కోట్ల 33 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ.17 కోట్ల 33 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగింది.కమ్యూనిటీ హాల్,సీసీ రోడ్లు,థీమ్ పార్క్,ప్లే పార్క్‌లు, మల్టీపర్పస్ స్పోర్ట్స్ అరేనాలు,టర్ఫ్ గ్రౌండ్లు,బ్యాడ్మింటన్,పికల్ బాల్, బాస్కెట్‌బాల్ కోర్టుల నిర్మాణ పనులకు పీఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శేరిలింగంపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతోందని,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు,సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ,బూత్ కమిటీ సభ్యులు,మహిళా నాయకులు,యువ నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న చందానగర్ డివిజన్

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా..

- కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.వేంకటాద్రీ నగర్‌లో నిర్మిస్తున్న థీమ్ పార్క్ పనులను పరిశీలించి,పార్కును సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు.అలాగే హుడా కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించి,నాణ్యతపై రాజీ పడొద్దని,నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీ,రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.


# అన్ని వయసుల వారికి గుర్తుండిపోయే అనుభూతి కల్పించేందుకే "మేళా"లు




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):** హైదరాబాద్ ఒడిశా రాష్ట్రపు సంపన్న సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, వంటకాల పరిచయానికి ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా--2026ను ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో నిర్వహించనున్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మేళాలో 30కు పైగా క్రాఫ్ట్ స్టాళ్లు, 20 ఫుడ్ స్టాళ్ల ద్వారా ఒడిశా హ్యాండ్లూమ్స్, హస్తకళలు, ఒడియా ప్రత్యేక వంటకాలు ప్రదర్శించనున్నారు.మేళాలో భాగంగా ప్రతిరోజూ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.ఒడిస్సీ,కథక్,సంబల్పురి, గిరిజన జానపద నృత్యాలు, ప్రముఖ ప్రిన్స్ డాన్స్ గ్రూప్ ప్రత్యేక ప్రదర్శన,గాయనీమణులు అమృతా నాయక్,ఈశ్వరి బెహెరా తదితరుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.ఒడిశా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు, అన్ని వయసుల వారికి గుర్తుండిపోయే అనుభూతిని అందించడమే ఈ మేళా లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# 'ఆమనగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ దే విజయం'.

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/వార్త ప్రభ (ఫిబ్రవరి 5):** ఆమనగల్ పట్టణంలోని 11,14,15 వార్డులలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆమనగల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 స్థానాల్లో సత్తా చాటుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పాలనలో గత రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో లేనివిధంగా ఆమనగల్ మున్సిపాలిటీని రూ.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# సేవలో తోడు.. గెలుపులో నీడ!!

- కార్పొరేటర్లుగా భార్యాభర్తల పోటీ ● గులాబి గూటిలో ఇద్దరు యోధులు ● 2, 34 డివిజన్లలో దంపతుల సవాల్ ● గెలుపే లక్ష్యంగా దంపతుల వ్యూహరచన ● రామగుండం ఎన్నికల్లో "హాట్ టాపిక్"గా మారిన పోటీ





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతుండగా, బిఆర్ఎస్ పార్టీ తరపున ఒకే కుటుంబం నుండి ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. సామాజిక సేవా రంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పొన్నం విజయ్ కుమార్ గౌడ్ అలాగే ఆయన ధర్మపత్ని పొన్నం సుమలత గౌడ్ ఇప్పుడు నేరుగా ప్రజాసేవలో భాగస్వాములు కావాలనే పట్టుదలతో ఎన్నికల బరిలోకి దిగారు. భర్త విజయ్ కుమార్ గౌడ్ 2వ డివిజన్ నుండి, భార్య సుమలత గౌడ్ 34వ డివిజన్ నుండి కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేస్తూ ఓటర్ల ఆశీస్సుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ముమ్మర ప్రయత్నంతో, శక్తివంచన లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గతంలో గులాబీ పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఈ దంపతులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో హాట్ టాపిక్ గా నిలిచారు. సుదీర్ఘ కాలంగా సమాజ సేవలో తరించిన వీరిద్దరూ, ఇప్పుడు కౌన్సిల్ హాల్‌లో అడుగుపెట్టి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భావిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్న ఈ జంట పోటీ అటు రాజకీయ వర్గాల్లోనూ, ఇటు సామాన్య ప్రజల్లోనూ విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. చూడ చక్కని జంటకు వార్తాప్రభ తెలుగు దినపత్రిక "ఆల్ ద బెస్ట్" చెబుతున్నది.

# వేధింపులకు నో చెప్పండి!!

- పోలీసుల సాయం తీసుకోండి ● వాట్సాప్ చేయండి.. రక్షణ పొందండి ● ఈవ్ టీజర్ల ఆటకట్టిస్తాం
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ షీ టీమ్స్ నిరంతరంగా సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. వేధింపులకు గురయ్యే మహిళలు భయం వీడి కేవలం ఒక ఫోన్ కాల్ లేదా వాట్సాప్ మెసేజ్ ద్వారా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, బాధితులకు షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. జనవరి నెలలో షీ టీమ్స్‌కు మొత్తం 56 ఫిర్యాదులు అందగా, అందులో 43 మందిని డెకాయ్ ఆపరేషన్ల ద్వారా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసుల్లో ఒక ఎఫ్.ఐ.ఆర్, 10 పిటీ కేసులు నమోదు చేయడంతో పాటు మిగిలిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించినట్లు పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతున్నాయని, జనవరిలో 49 అవగాహన కార్యక్రమాలు, 224 హాట్‌స్పాట్ తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం అందించాలని, అలాగే సురక్షిత ప్రయాణం కోసం టీ సేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని సీపీ సూచించారు. సమాజంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అలియాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: కొలన్ హన్మంత్ రెడ్డి

**మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు: సిఎం హామీని గుర్తు చేసిన హన్మంత్ రెడ్డి**


**కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ నాయక్ గెలుపు కోరుతూ ముమ్మర ప్రచారం**



**మేడ్చల్/అలియాబాద్, ఫిబ్రవరి 5, (వార్తాప్రభ) :** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌కు చేరుకుంది. 1వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి ధరవాత్తి రమేష్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు వివరించారు. అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నిధులతో డ్రైనేజీ మరియు రహదారి వ్యవస్థలను ఆధునీకరిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లను 4,000 కు పెంచుతామని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ఆయన గుర్తు చేశారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, స్థానికంగా కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ సర్వాంగీణ అభివృద్ధి కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి రమేష్ నాయక్ ను గెలిపించాలని కోరారు.

# ధార్మిక కార్యక్రమాలతోనే సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

- "వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ● పూజలు, అభిషేకాల్లో పాల్గొన్న బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్ ● దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ



**కుత్బుల్లాపూర్/సూరారం, ఫిబ్రవరి, 5 (వార్తాప్రభ) :** ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి చైతన్యాన్ని పెంపొందిస్తాయని బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. సూరారం పరిధిలోని వైష్ణవి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భక్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాది రెడ్డి, వేమన రెడ్డి, మోహన్ శర్మ, వెంకట నరసయ్య, అప్ప రావు, నరేందర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్, రథం కుమార్, మాధవ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, కోలా శ్రీకాంత్, ఫిరోజ్, బషీర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్


# అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ పరీక్షలు వాయిదా!!

**కొత్త షెడ్యూల్ విడుదల**

**కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు**

అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ పరీక్షల కొత్త షెడ్యూల్ (గోదావరిఖని స్టడీ సెంటర్)

| సంవత్సరం / సెమిస్టర్ | పరీక్షల తేదీలు |
|---|---|
| 3వ సంవత్సరం (5వ సెమిస్టర్) | ఫిబ్రవరి 17 – 22 |
| 2వ సంవత్సరం (3వ సెమిస్టర్) | ఫిబ్రవరి 24 – మార్చి 02 |
| 1వ సంవత్సరం (1వ సెమిస్టర్) | మార్చి 04 – 10 |




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోడ్: 055) పరిధి లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఫిబ్రవరి 7 నుండి జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. కో-ఆర్డినేటర్ డా. జి. సుబ్బారావు తెలిపిన కొత్త షెడ్యూల్ ప్రకారం.....3వ సంవత్సరం (5వ సెమిస్టర్) పరీక్షలు ఫిబ్రవరి 17 నుండి 22 వరకు, 2వ సంవత్సరం (3వ సెమిస్టర్) పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి మార్చి 2 వరకు, మరియు 1వ సంవత్సరం (1వ సెమిస్టర్) పరీక్షలు మార్చి 4 నుండి 10 వరకు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయి. బి.ఎ, బి.కామ్, బి.ఎస్సీ విద్యార్థులందరూ ఈ మార్పును గమనించి పరీక్షలకు సిద్ధం కావాలి అని అధికారులు ప్రకటనలో కోరారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ దాత :శైలేష్ యాదవ్



**జవహర్ నగర్, ఫిబ్రవరి 05:(వార్తాప్రభ)** బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని జవహర్ నగర్ లో ఏర్పాటు చేయాలని జవహర్ నగర్ బీసీ ఐక్య వేదిక కమిటీ ఈ మేరకు గురువారం రోజున శైలేష్ యాదవ్ ను కలిసి పూలే విగ్రహాన్ని ఇవ్వాల్సిందిగా కోరగా తక్షణమే స్పందించిన శైలష్ యాదవ్ విగ్రహానికి అయ్యే పూర్తి ఖర్చును బీసీ ఐక్యవేదిక కమిటీకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, బీసీ ఐక్యవేదిక గౌరవ సలహాదారులు కారింగుల శంకర్ గౌడ్, జవహర్ నగర్ బిసి ఐక్య వేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి, ఉపాధ్యక్షులు గొడుగు వేణు, ప్రధాన కార్యదర్శి, శనిగ రం నరసింహ రజక, కోశాధికారి రేగోటి సురేష్ నేత, కార్యదర్శిలు పాక దేవేందర్, వల్లెపు మల్లేష్, కాసోజు రమేష్ చారి, రామ్ బ్రహ్మచారి, గాలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలకు సిద్ధమైన తహసిల్దార్





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):** హఫీజ్‌పేట్ పరిధిలోని రేగుల కుంట,సర్వే నంబర్ 151లో చోటుచేసుకున్న 370 గజాల అక్రమ కబ్జాపై తహసీల్దార్ కం ఎక్స్‌అఫీషియో చైర్మన్ వెంకారెడ్డి స్పందించారు.వాల్టా యాక్ట్--2002 ప్రకారం కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు.'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన నిరంతర ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు స్పందించక తప్పని పరిస్థితి నెలకొంది. గతంలో ఈ అక్రమ కబ్జాపై స్పందించని రెవెన్యూ అధికారులు,నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం పూర్తయ్యాక వాల్టా చట్టాన్ని అమల్లోకి తీసుకురావడం గమనార్హం.ఈ వ్యవహారంలో గతంలో హైకోర్టు ఇచ్చిన రెండు కీలక ఆదేశాలను ఉటంకిస్తూ నోటీసులు జారీ చేయడం విశేషం. ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కల్వకుర్తి-ఆమనగల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతాం.





**ఎల్బీనగర్ /వార్తా ప్రభ (ఫిబ్రవరి 4):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పాలనలో ముందుకెళ్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజల సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. బుధవారం కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, గత రెండేళ్లలో ఈ ప్రాంతాల్లో అద్భుతమైన అభివృద్ధి చేపట్టామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎడిటోరియల్

## అంబటి కాపు టైగర్ : వైసీపీ నయా వ్యూహం

వైసీపీ అధినేత జగన్ 2029 గెలుపు దారులను వెతుకుతున్నారు. చాలా మంది చాలా రకాలుగా జగన్ గురించి ఆయన రాజకీయ ఆలోచనల గురించి విశ్లేషణలు చేస్తున్నారు, కానీ జగన్ అందరి విశ్లేషణలకు మించి ఎక్కువగానే తన మాస్టర్ ప్లాన్స్ ని రెడీ చేస్తున్నారు అనుకోవాలి. రాజకీయాల్లో పోయిన చోటనే వెతుక్కోవడం ఒక రివాజు. జగన్ కూడా అదే పని చేస్తున్నారు. దానికి ఆయన పాత పద్ధతులు కాకుండా నయా వ్యూహాలను నమ్ముకుంటున్నారు. వైసీపీ ఓటమికి దారి తీసిన రాజకీయ సామాజిక పరిణామాలను ఆయన జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు అన్నది ఆయన మీడియా ప్రసంగాలను చూస్తే అర్థం అవుతోంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు వైసీపీలో కీలక నేత. ఎవరికీ సందేహం లేదు, అయితే ఆయన రాజకీయ అనుభవం సుదీర్ఘమైనదిగా ఉన్నా గెలిచింది మాత్రం రెండే రెండు సార్లు ఆయన కంటే జూనియర్లు ఎంతో మంది మంత్రులు అయినా అంబటిని మంత్రి పదవి వరించింది మాత్రం జగన్ హయాంలో 2022లో మాత్రమే. అంటే మినిస్టర్ రాంబాబు అనిపించుకోవడానికి మూడున్నర దశాబ్దాలు వేచి ఉండాల్సి వచ్చింది. అంబటి వైఎస్సార్ అనుచరుడిగా కాంగ్రెస్ రాజకీయాల్లో కొనసాగారు. ఆయన బ్యాడ్ లక్ అనాలో మరేమో కానీ ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు వైఎస్సార్ సీఎం గా ఉన్నపుడు ఆయన ఎమ్మెల్యేగా గెలవలేకపోయారు. దాంతో ఆయన రాజకీయం అంతగా దూకుడుగా సాగలేదు. వైసీపీలో మాత్రం ఆయనకు జగన్ తగిన ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు ఇపుడు ఏకంగా కాపులలో టైగర్ అని ఒక బిరుదు కూడా ఇచ్చేశారు. జగన్ అయితే కాపు సామాజిక వర్గం మీద ఆశలు పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. 2019లో వైసీపీ గెలుపు వెనక వారు ఉన్నారు. అప్పట్లో ముద్రగడ పద్మనాభం టీడీపీకి వ్యతిరేకంగా చేసిన ఉద్యమం కూడా కలిసి వచ్చింది. గోదావరి జిల్లాలలో ఫ్యాన్ గిర్రున తిరిగింది. కానీ 2024 వచ్చేసరికి సీన్ మారింది. పవన్ రూపంలో బలమైన నాయకుడు కాపులకు దొరికారు. పైగా చంద్రబాబుతో జట్టు కట్టడంతో గోదావరి తీరంలో వచ్చిన రాజకీయ సునామీకి ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. ఇక ముద్రగడనే నమ్ముకుని వైసీపీ మరోసారి తన లక్ ని టెస్ట్ చేసుకునే ప్రయత్నంలో ఉంది. ఇంతలో అనూహ్యంగా అంబటి రాంబాబు ఎపిసోడ్ జరిగింది. దాంతో జగన్ అంబటిని కాపు టైగర్ అని కీర్తించారు. ఆ విధంగా కాపులను కూటమి ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తోంది అన్నది ఇండైరెక్ట్ గా సందేశం పంపించారు.: జగన్ కంటే ముందు అంబటి కుమార్తె మౌనిక అయితే మీడియాతో మాట్లాడుతూ మా వేలితో మా కన్ను పొడుస్తారా అని కూటమి పెద్దలను ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాపుల మీద దాడి అంటూ ఆమె తన తండ్రి మీద జరిగిన దాడిని చిత్రీకరించారు. అదే విధంగా జనసేన మద్దతుతో అధికారంలోకి వచ్చిన టీడీపీ తమ మీదనే అధికార ప్రతాపం చూపిస్తుందా అని ఒక స్ట్రైట్ క్వశ్చన్ నే ఆమె సంధించారు. ఇది కూటమి పెద్దలకు ఎంత వరకూ చేరుతుందో కానీ కాపు సామాజిక వర్గంలో ఆలోచనలు రేకెత్తించడానికే ఆమె ఈ విధంగా మాట్లాడారు అన్నది విశ్లేషణగా ఉంది. దానికి తగిన ప్రతిస్పందన కూడా గుంటూరు జిల్లాలో జగన్ టూర్ సందర్భంలో కనిపించింది. కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వారంతా బాగానే రెస్పాండ్ అయ్యారు అన్నది కూడా అగుపించిన దృశ్యం గా ఉంది అంటున్నారు. అంబటి రాంబాబు రేపటి రోజున బలమైన తన సామాజిక వర్గాన్ని పోలరైజ్ చేసి వైసీపీ వైపుగా నడిపించగలరా అన్నది కూడా చర్చగా ఉంది. మాట్లాడుకోవాల్సి వస్తే అంబటి వంగవీటి రంగా అనుచరుడిగా కూడా ఉన్నారు. ఆయన యువ నేతగా ఉన్నపుడు కాపునాడు వ్యవహారాలలో గట్టిగానే పనిచేశారు. అయితే అంబటి మీద ఈ ముద్ర అయితే వైసీపీలో ఉన్నపుడు పెద్దగా లేదు, కానీ ఇపుడు వైసీపీ ఆయనను ముందు పెడుతోంది. అంబటి రేపటి రోజున జైలు నుంచి విడుదల అయ్యాక మరింతగా ఆయనకు ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తోంది. ఎటూ కూటమి వర్సెస్ రాంబాబు ఎపిసోడ్ మరింత వేడిగా వాడిగా ఫ్యూచర్ లో సాగనుంది. దాంతో జగన్ వ్యూహాత్మకంగానే అంబటిని కాపుల టైగర్ అనేశారు. ఒక విధంగా ఇది వైసీపీ వేసిన ఎత్తుగడ అయితే కూటమి ఏ విధంగా పై ఎత్తు వేస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

## భవిత ఇక బంగారము



మార్చుకో ప్రవర్తన
తెచ్చుకో పరివర్తన
ఎవ్వరినీ చులకన
చేయరాదు హేళన
విశ్వాసమే వంతెన
ఇస్తుంది సాంత్వన
గెలుపుకు ఆధారము
అవుతుందోయ్! సాధన
పనికిమాలిన వాదన
ఇల వృధా ప్రేలాపన
మానుకుంటే మంచిది
హేయమైన భావన
జీవితాన బద్ధకము
కలుగజేయు నష్టము
వదిలిపెడితే వెంటనే
భవిత ఇక బంగారము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు ,సెల్:9966414580

## టెట్ రద్దు చెయ్యాలని ఢిల్లీ లో ధర్నా.



**మచిలీపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యాహక్కు చట్టానికి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష టెట్ రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనాన్ని, మూసివేతలను ఆపాలని, నూతన విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని ప్రధానమైన డిమాండ్లతో అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎస్ టి యు కృష్ణా జిల్లా శాఖ తరపున పలువురు ఉపాధ్యాయులు ఈ ఆందోళన లో పాల్గొన్నారు. కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి ఇమ్మానియేల్ కృష్ణమూర్తి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్, ఆర్థిక కార్యదర్శి మాధవరావు తదితరులు ఈ ధర్నాలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

## డ్రగ్స్ పై దండయాత్ర నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత వైభవంగా.........

# ప్రారంభమైన పదవ రోజు సైకిల్ యాత్ర కార్యక్రమం







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదవ రోజు గురువారం నున్న నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నున్న వాంబే కాలని జి బ్లాక్ వద్ద నుండి వద్ద జీవితాన్ని ప్రేమించు డ్రగ్స్ కు దూరంగా ఉండు అనే నినాదంతో సుమారు 200 విద్యార్థులు సైకిల్స్ తొక్కుతూ సైకిల్ యాత్ర కార్యక్రమం ప్రారంభమైంది.అజిత్ సింగ్ నగర్ పోలీస్ వారు దండయాత్రను వాంబే కాలని జి బ్లాక్ వద్దకు రాగా నున్న పోలీస్ స్టేషన్ వారు డప్పులు, సన్నాయి లతో స్థానిక మహిళలు ఘనంగా పూలు చల్లుతూ హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురువారం కూడా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు , ఈగల్ ఐ.జి. ఆకే రవికృష్ణ , ఎం.ఎల్.ఏ. బోండా ఉమమహేశ్వర రావు ముఖ్య అతిధులుగా పాల్గొని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ఏ.డి.సి.పి. గుణ్ణం జి.రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ ఏ.సి.పి. శ్రీమతి స్రవంతి రాయ్ , ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ వారి సిబ్బందితో ఘనంగా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 9వ రోజు నిరంతర పోరాటాన్ని విజయవంతంగా పూర్తి చేసిన దండయాత్ర గురువారం 10వ రోజుకు అడుగుపెట్టింది,కానీ ఉత్సాహం తగ్గలేదు, రెట్టింపు అయింది. ప్రజల మద్దతు పెరుగుతోంది అంటే కారణం ఒక్కటే: ఇది కేవలం కార్యక్రమం కాదు, భవిష్యత్తు కోసం జరుగుతున్న యుద్ధం.ఇప్పటికే 100 కిలోమీటర్లు పూర్తి చేసుకుని నిరంతరాయంగా అత్యంత వైభవంగా కొనసాగుతుంది. ఇది యాత్ర కాదు. ఇది యువత భవిష్యత్తు కాపాడే సంకల్పంలిఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ పై ఎటువంటి సమాచారాన్ని అయిన 112 కు గాని 1972 కి గాని తెలియజేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ https://events.ntrpolice.in/ లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండ్లాస్ శాంతివనం డాక్టర్ ఆశిష్ , స్థానిక కార్పొరేటర్ శ్రీమతి దుర్గా, నేతలు , ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అరవ రమేష్ , పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నా రు.

# దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు చేపట్టాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా విశాలాంధ్ర రోడ్డు, మధుర నగర్, రామకృష్ణాపురం, గులాబీ తోట ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు దోమల వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా దోమలను నియంత్రించే చర్యలు తీసుకోవాలని, కేవలం మలేరియా సిబ్బందినే కాకుండా పూర్తిగా ప్రజా ఆరోగ్య శానిటరీ ఇన్స్పెక్టర్లను కూడా భాగస్వామ్యం చేస్తూ నగర పరిధిలో యాంటీ లార్వా ఆపరేషన్లు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. నగర పరిధిలో గల డ్రైన్ లలో పూడికలు తీయాలని, బందర్, రైవస్, ఏలూరు, బుడమేరు కాలువల్లో, నగర పరిధిలోగల కృష్ణానది లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని, నగర శివారులలో కూడా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు సైడ్ కాలవలో, బందర్, రైవస్, ఏలూరు, కాలువల్లో, కృష్ణా నదిలో వ్యర్థాలను వేయకుండా, నగరపాలక సంస్థ వారు చేసే చర్యలకు సహకరించి, వ్యర్థాలను కేవలం పారిశుధ్య కార్మికుల వారికి మాత్రమే ఇవ్వాలని కోరాకు. ప్రజారోగ్య సిబ్బంది కూడా ప్రజలకు మైకు ద్వారా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. తదుపరి రాణి గారి తోట అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, వాడుక నీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని క్యాంటీన్లో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జగదీష్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కాలనీ కల్యాణమండపాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి...

**విజయవాడ నగర సిపిఐ డిమాండ్**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం లేబర్ కాలనీలో ఉన్న నగరపాలక సంస్థకు చెందిన కల్యాణమండపం పాలకుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకోవడాన్ని నిరసిస్తూ కళ్యాణమండపానికి మరమత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ,44,45 డివిజన్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ నగరపాలక సంస్థ నిధులతో ఆనాటి కార్పొరేటర్ జి.కోటేశ్వరరావు చొరవతో సుమారు 32 లక్షల రూపాయలు వెచ్చించి పేద,మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకు వారి కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు నిర్మించిన కల్యాణమండపం నిర్వహణ లోపంతో స్థానిక పేద,మధ్యతరగతి ప్రజల చిన్నచిన్న కార్యక్రమాలకు కూడా అందుబాటులోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. నగరపాలక సంస్థ నిర్వహణ లోపంతో ఎక్కడి అక్కడ పెచ్చులూడి ఇక్కడ ఎ కార్యక్రమం నిర్వహిస్తే ఏమీ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారని కనీసం కల్యాణమండపానికి సరైన నీటి వసతి లేదని ఉన్న వాటర్ ట్యాంక్ నిర్వహణ లోపంతో నాచు,చెత్త చదరంతో నిండి కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి పనికిరాని పరిస్థితిలో ప్రజలకు అందుబాటులో లేకుండా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఇదే అదనుగా రాత్రివేళలో అసాంఘిక శక్తులు వారి అసాంఘిక కార్యకలాపాలకు ఈ కళ్యాణమండపాన్ని అడ్డాగా మార్చారని వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి కల్యాణమండపాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బుద్దే రాజా మాట్లాడుతూ ఈ పాలకులు




అభివృద్ధి ఎలాగో చేయలేరు కనీసం గతంలో ఏర్పాటు చేసిన వాటిని సక్రమమైన మార్గంలో నిర్వహిచడం చేతకాక శిథిలావస్థకు చేరిన కల్యాణమండపానికి మరమత్తులు చేసి పేద,మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే స్థానికుల అవసరాలకు అనుగుణంగా అభివృది చేయడం ద్వారా ప్రజల అవసరాలకు తక్కువ ధరకు కల్యాణమండపం అందుబాటులోకి వస్తుంది అలాగే నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ సమస్యపై స్థానిక కార్పొరేటర్, నియోజకవర్గ శాసనసభ్యులు స్పందించి కల్యాణమండపం అభివృధికి పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శులు యర్రసాని జోసఫ్, అంజూరి సూరిబాబు, నాయకులు ఎ.వి.రంగారావు, గోమతోటి రాంబాబు, పేర్ల నాగేశ్వరరావు, కొక్కెర సురేష్, వరుపుల అప్పారావు,సత్యన్నారాయణ, గుణ సుందరి, ఎస్.కె.మున్నీ, మురళి, అభి , తదితరులు పాల్గొన్నారు

# కల్తీ లడ్డూపై వైసీపీ నేతల అసత్య ప్రచారాలు

**వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పాలి**

**- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** హిందువులు ఆరాధ్యంగా పూజించే తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డూలో 80 శాతం కెమికల్స్ కలిశాయని సిట్ నివేదిక ఇస్తే.. తాము తప్పుడు ప్రచారం చేస్తున్నామని వైసీపీ నాయకులు బుకాయిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) మండిపడ్డారు. కొండపల్లిలోని ఆయన గృహంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో తిరుపతి లడ్డూని కల్తీ చేసిన వైసీపీ నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఈ విషయాన్ని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బయటపెట్టారని, దీక్ష కూడా చేశారన్నారు. దీనిపై ప్రభుత్వం సిట్ దర్యాప్తునకు ఆదేశించడంతో ఆవు పాలతో నెయ్యి రాలేదని, కెమికల్స్ కలిశాయని స్పష్టంగా నివేదిక ఇచ్చిందన్నారు. దీనిపై ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిన వైసీపీ నేతలు తప్పును కప్పి పుచ్చుకునేందుకు లడ్డూ కల్తీ జరగలేదని నివేదిక ఇచ్చినట్లుగా బుకాయిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో కోటీ 60 లక్షల కిలోల నెయ్యి కొనుగోలు చేసి 20 కోట్ల లడ్డూల తయారీలో కల్తీకి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే వేంకటేశ్వర స్వామిని సైతం భ్రష్టు పట్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని దుయ్యబట్టారు. లడ్డూ విషయంలో కూటమి ప్రభుత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అభాండాలు వేయడం తగదని హితవు పలికారు. ఈ వికృత చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, కో – ఆప్షన్ సభ్యుడు యర్రంశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ నిబంధనావళి (బైలా)పై అవగాహన సదస్సు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం క్లస్టర్ పరిధిలోని సంఘ అధ్యక్షుల కోసం సొసైటీ నిబంధనావళి (బైలా)పై అవగాహన సదస్సును గురువారం ఉదయం విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులకు సంఘ నిర్వహణ, వారి అధికారాలు, బాధ్యతలు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో పశుపోషణ చేపట్టడం ద్వారా నిర్వహణ ఖర్చులు తగ్గి, అధిక పాల ఉత్పత్తితో పాడి పరిశ్రమ మరింత లాభసాటిగా మారుతుందని ఆయన తెలిపారు. అధిక పోషక విలువలు కలిగిన మేలుజాతి పశుగ్రాసాల ప్రాముఖ్యతను వివరిస్తూ, జ్యూరీ , హెడ్జ్ లూసర్న్, సూపర్ నేపియర్ వంటి పశుగ్రాసాలను పచ్చిమేతగా వినియోగించడం వల్ల పాల ఉత్పత్తి పెరగడంతో పాటు పశువుల పునరుత్పత్తి సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అలాగే ఇటీవల ప్రారంభించిన రెజీ వెట్ కేర్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యంపై పూర్తి స్థాయి నిఘా, చూడు నిలవని గేదెలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సకాలంలో చూడి కట్టించే విధానం, తదితర పశు ఆరోగ్య పరిరక్షణ కోసం కృష్ణా మిల్క్ యూనియన్ ఈ యఫ్ ద్వారా తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను సంఘ అధ్యక్షులకు వివరించిన ఛైర్మన్ అన్ని రకాలుగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , గన్నవరం క్లస్టర్ సమితి బోర్డ్ డైరెక్టర్స్ , ట్రస్ట్ డైరెక్టర్స్ , ఫీడ్ కమిటీ సభ్యులు మరియు గన్నవరం క్లస్టర్ సంఘ అధ్యక్షులు, సమితి అధికారు పాల్గొన్నారు.

## నగరాభివృధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరాభివృధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకం అని, ఆ ప్రాంతాలలో గల సమస్యలను తెలియజేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ మెంబర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పరిధిలో గల వెల్ఫేర్ అసోసియేషన్ ఉన్న ప్రాంతాలలో గల సమస్యలను తమకు తెలియజేయాలని, ప్రతి చిన్న సమస్యనైనా క్షేత్రస్థాయిలో వారేచూడగలరని కావున నగరాభివృద్ధికి వారు కూడా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వి. వెంకటేశ్వరరావు, సెక్రెటరీ కే.జీ రామారావు, సభ్యులు పాల్గొన్నారు.

## సురవరపు ప్రతాప రెడ్డికి ఘన స్వాగతం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ కృష్ణా జిల్లా రచయితల సంఘం కార్యాలయానికి విచ్చేసిన సురవరం ప్రతాపరెడ్డి కి గురువారం ఘన స్వాగతం పలికారు.తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఆచార్య వెలిదండ.నిత్యానందరావు కి అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు జి వి పూర్ణచంద్రులు హృదయపూర్వక స్వాగతం పలికి, తెలుగు భాషాభివృద్ధికి వారు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపి, వారినీ సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసంగ ప్రజ్ఞాని, విశ్రాంత తెలుగు ఆచార్యులు గుమ్మా సాంబశివరావు, చిన్నయ సూరి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ఎస్పి. శేషగిరిరావులు పాల్గొని వారిని సత్కరించారు.

## జిల్లాలో 8బార్లకు లాటరీ.



**కాకినాడ :ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం 2025-2028 సంవత్సరం లకు కాకినాడ జిల్లాలో ( 8 ) బార్లకు గజిట్ నోటిఫికేషన్ ను జిల్లా కలక్టర్ జారీచేసిన ప్రకారం గురువారం లాటరీ తీసి కేటాయించారు. జిల్లా కలక్టర్ వారి కార్యాలయంలో స్పెషల్ డిప్యూటి కలక్టర్ ఆధ్వర్యంలో బార్లకు సంబంధించి 2025-2028 సంవత్సరం లకు గాను, ఈ క్రింది తెల్పిన (7) బార్లకు డ్రా ద్వారా గెలుపొందిన దరఖాస్తుదారులకు బార్లను కేటాయించి యున్నారు. కాకినాడలో 4 బార్లు, పిఠాపురంలో 1, పెద్దాపురంలో 1,తునిలో 1 కేటాయించారు

# కల్తీ నెయ్యి ఉన్న అసలు కల్తీ గాళ్ళను,,, మాయగాళ్లను పట్టుకోవడానికే విచారణ కమిషన్....

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్......**



**అమరావతి ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన దేశంలో వివిధ మతాల వారు రోజూ ఏదో ఒక రూపంలో దేవుడిని ఆరాధిస్తారని, విశ్వసిస్తారని, భక్తితో నమ్ముతారని, భయభక్తులతో కొలుస్తారని. కోట్లాది మంది భక్తులు విశ్వసించే శ్రీ వెంకటేశ్వర స్వామివారికి జరిగిన ఈ ద్రోహాన్ని రాజకీయాలకు అతీతంగా ఖండించాలని. అటువంటి దైవానికి జరిగిన అవమానం ద్రోహం ఏ మాత్రం క్షమించరానిదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేము ఏ మతంలోనైనా ఇలాంటి తప్పు జరిగితే ఒకే విధంగా స్పందిస్తారని. దేవుడి పేరుతో రాజకీయం చేయడం, దేవుడిని అడ్డం పెట్టుకుని కుట్రలు చేయడం మాకు రాదని. అందుకే కల్తీ నెయ్యి వెనుకాల ఉన్న అసలు కల్తీగాళ్లను, మాయగాళ్లను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెట్టడానికి కట్టుబడి పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో అసలు సూత్రధారులను, లబ్దిదారులను, నిజమైన నిందితులను బయటపెట్టడానికి విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. విచారణలోని అంశాలు, చార్జిషీట్ లోని వివరాలు, ప్రభుత్వ నివేదికల్లోని విభేదాలను సమీక్షించి వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు ఈ కమిషన్ ఏర్పడిందని ఆయన తెలిపారు తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే నాటి ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? అని ఆయన ప్రశ్నించారు 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ కండిషన్లు ఎందుకు మార్చారని, టెండర్ కండిషన్లు మార్చి అర్హత లేని కంపెనీలకు టెండర్ లో పాల్గొనే అవకాశం ఇచ్చారని ఆయన తెలిపారు. నిజామా కాదా? కల్తీ నిజమే అని 2022 ఎన్ సి అర్ టి ఐ రిపోర్ట్ ఇచ్చిందని ఆయన తెలిపారు వైసీపీ ప్రభుత్వం దోపిడీకి అడ్డంరాకుండా నివేదికను తొక్కిపెట్టిందని, ఇంకా సిగ్గు లేకుండా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు కల్పించడానికి నిబంధనలు సడలించామనన్నారు ఈ మహా పాపాన్ని ఇంకా సమర్ధించుకుంటున్నారు... చుక్క పాలు లేకుండా మొత్తం రసాయనాలతో తయారుచేసే కంపెనీలు వైసీపీ దృష్టిలో స్టార్టప్ కంపెనీ లా? దేశంలో పేరుగాంచిన ల్యాబ్ కల్తీ జరగకపోతే కల్తీ జరిగినట్టు ల్యాబ్ రిపోర్ట్ ఇవ్వగలదా? వైసీపీ 'మేము తప్పు చేయలేదు, మీరు ఏ దర్యాప్తు చేసినా మా నిజాయితీ బయటకు వస్తుంది' అని ఎందుకు స్వాగతించడం లేదు? తప్పు చేశారు కాబట్టి కాబట్టే కదా... భయం ముంచుకొస్తుంటే ఇలా ఎదురుదాడి చేస్తున్నారు సిట్ చార్జిషీట్ లో 35వ పేజీలో... టీటీడీ రెండు శాంపిల్స్ను ఎన్ డి డి వీ ల్యాబ్ పంపిస్తే అందులో వంట నూనెను జంతువు ఉన్నట్టు రిపోర్టు వచ్చిందని సీట్ నివేదిక కూడా పేర్కొనడం జరిగింది,, పాత్రధారులను తేల్చి. అసలు సూత్రధారులను తేల్చని దర్యాప్తును మాత్రమే నిజమని నమ్మమని.. ఇంతకు మించి ముందుకు వెళితే దొరికిపోతాం 'అన్నట్టుగా. గుమ్మడికాయల దొంగ చందాన భుజాలు తడుముకోవడం ఎందుకు? ముందే ఎందుకు తమ కరపత్ర 'వంకర సాక్షి' ద్వారా పెడ బొబ్బలు పెడుతున్నారు? 2020-2023 అర్హత లేని కంపెనీలే కల్తీ నెయ్యి సరపరా చేశాయి వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా చేసే కంపెనీలు కనీసం రూపాయలు రూ 250 కోట్లు టర్నోవర్ ఉండాలన్న నిబంధనను రూ150 కోట్లు కు తగ్గించారు కనీసం రోజుకు నాలుగు లక్షల లీటర్లు పాలు సేకరించాలి అంటే దాన్ని పూర్తి తొలగించారు. అలాగే రూ 12 టన్నుల వెన్నను వెలికి తీయాల్సి ఉండగా దాన్ని 8 టన్నులకు కుదించారు. అర్హత లేని డెయిరీల నుంచి కల్తీ నెయ్యి కొనుగోలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన విమర్శించారు ఒక సాధారణ ఉద్యోగి చైర్మన్ కి తెలియకుండా రూ 250 కోట్లు కుంభకోణం చేయగలిగాడా ? అని ఆయన ప్రశ్నించారు. టెండర్ల నిబంధనలను సడలింపు పై సుబ్బారెడ్డి సోయ లేకుండా సంతకం చేశాడా? అని ఆయన ప్రశ్నించారు అసలు దోషులను ప్రజల ముందు. చట్టం ముందుకు తెచ్చే వరకు కూటమి ప్రభుత్వం వదిలే ప్రసక్తి లేదన్నారు భవిష్యత్తులో దేవుడి విషయంలో ఎవరు ఇంతటి నీచానికి దిగజారకూడదన్నారు దేవుడితో రాజకీయం చేశారు కాబట్టి వైసిపి పాపం పండేలా ఆ దేవదేవుడే 11 సీట్లకు పడేసి శిక్ష విధించాడని పాతర్ల రమేష్ విమర్శించారు.

## జగన్ తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్.




**మచిలీపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీరు చూస్తే చేసేవన్నీ తప్పుడు పనులు చెప్పేదేమో శ్రీరంగనీతులు అంటూ రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు జగన్మోహన్ రెడ్డికి కొత్తవి కాదన్నారు. గతంలో చేసిన తప్పుడు పనులే ఇప్పుడు బయటపడుతున్నాయని, కానీ మాట్లాడేటప్పుడు మాత్రం నీతులు వల్లిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్న ఆరోపణలపై స్పందించిన మంత్రి, పోలీసులు అక్కడ ఉండి రక్షణ కల్పించడంవల్లే అంబటి బయటపడగలిగాడని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని, నిజాలు త్వరలోనే బయటకు వస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్-2లో రూ.21 లక్షలతో ఓపెన్ జిమ్ - పిల్లల ఆట పరికరాలకు శంకుస్థాపన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.**



**ఎల్బీనగర్/ వార్త ప్రభ (ఫిబ్రవరి 4):**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్-2లో రూ.21 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ మరియు పిల్లల ఆట పరికరాలకు జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసుల ఆరోగ్యం, పిల్లల వినోదం కోసం ఈ సదుపాయాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని తనకు గల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి- సిఐ వాస వెంకటేశ్వరరావు



**మచిలీపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రతి విద్యార్థిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా మచిలీపట్నంలోని హిందూ కళాశాల ప్రాంగణం లోగల ఎస్ వి పబ్లిక్ స్కూల్ నందు గురువారం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ , పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థినిలకు మహిళా రక్షణ చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విపులంగా అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. అలాగే ఆత్మరక్షణకు సంబంధించిన ప్రాథమిక సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థినిలు తమ భద్రతను మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు.ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 181, 112లను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలలో చట్టపరమైన అవగాహన పెరిగిందని, తమ భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలనే భావన ఏర్పడిందని కళాశాల యాజమాన్యం తెలిపారు.

## బీసీల అభివృద్ధికి టీడీపీతోనే సాధ్యం

● టీడీపీ కి పార్టీకి బీసీలే వెన్నెముక ● మొట్టమొదటి సారి బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పించిన టీడీపీ ● బీసీ ముసుగు లో జోగి చిల్లర రాజకీయాలు ● మైలవరం నియోజకవర్గ బీసీ ఆత్మగౌరవ సభలో వక్తలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీయేనని మాజీ ఎంపీ, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు. కొండపల్లి బ్యాంకు సెంటర్ లోని ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో మైలవరం నియోజకవర్గ బీసీల ఆత్మగౌరవ సభ కొండపల్లి మున్సిపల్ చైర్మన్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గుర్తింపు కోసం సర్దార్ గౌతు లచ్చన్న ఆధ్వర్యంలో బీసీలు పోరాడారన్నారు. టీడీపీకి బీసీలు వెన్నెముకగా నిలవడంతో ఎన్నికలకు వెళ్లారని చెప్పారు. మొట్టమొదటి సారి బీసీలకు చట్టసభల్లో ఎన్టీఆర్ అవకాశం కల్పించారని గుర్తు చేశారు. టీడీపీలోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. బీసీలను గౌరవించడం టీడీపీ సంస్కృతి అయితే.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, అల్లర్లు చేయడం వైసీపీ సంస్కృతి అని విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేసేందుకు మాజీ మంత్రి జోగి కల్తీ మద్యంలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు. బీసీలను అడ్డుపెట్టుకుని తన ఇంటిపై దాడి చేశారని సానుభూతి కోసం చూస్తున్న జోగి రమేష్ కు నాడు అధికార మదంతో చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లినప్పుడు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. లోకేష్ కు చిప్ దొబ్బింది, పిచ్చి కుక్కల్ని కొట్టినట్లు కొడతామంటే టీడీపీ కార్యకర్తలు సహించలేకపోయారన్నారు. దాడుల నేపథ్యంలో ఇప్పటికే 40 మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయని, 11 మందిని అరెస్టు చేశారని చెప్పారు. దాడులకు పాల్పడితే సొంత పార్టీ అయినా ఉపేక్షించేది లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా కేసులు పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారని తెలిపారు. బీసీలంతా టీడీపీతోనే ఉన్నారని, బీసీలు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. సానుభూతి కోసం బీసీలను వాడుకోవాలనుకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ బీసీ బిడ్డలు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నారంటే కారణం ఎన్టీఆరేనన్నారు. టీడీపీ లేకపోతే బీసీలు వేదికలపై మాట్లాడే వారు కాదన్నారు. బలహీన వర్గాల పార్టీ టీడీపీ అన్నారు. విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు, లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. జోగి యాగీ చేస్తున్నాడని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తమిళనాడు ఎన్నికలపై కసరత్తు

**బీజేపీ-ఏఐఏడీఎంకే మధ్య సీట్లు ఖరారు.?**

**ఎన్నికల బరి నుంచి వైదొలిగిన అన్నామలై, దినకరన్**

శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు ఓటు బ్యాంకు పై దృష్టి సారించాయి. 2019 లోక్ సభ ఎన్నికల సందర్భంగా డీఎంకే నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రస్తుతం కొనసాగుతోంది. ఆరేళ్లలో జరిగిన ఎన్నికల్లో ఈ కూటమి వరుసగా విజయాలు సాధిస్తోంది. అదే కూటమితో ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయాలని డీఎంకే భావిస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాబోయే శాసనసభ ఎన్నికల్లో చతుర్ముఖ పోటీకే ఎక్కువ అవకాశం ఉంది. రాష్ట్రంలో డీఎంకే, అన్నాడీఎంకే కూటముల జయాప జయాలకు వారితో కలవని పార్టీలు కారణమవుతున్నాయి. 2016 ఎన్నికల్లో అన్నాడీఎంకే 40.88 శాతం ఓట్లతో 136 స్థానాల్లో విజయం సాధించి అధికారం కైవసం చేసుకుంది. డీఎంకే కూటమి 39.85 శాతం ఓట్లతో 98 స్థానాల్లో విజయం సాధించి ప్రతిపక్షానికే పరిమితమైంది. రెండు కూటములకు మధ్య తేడా సుమారు ఒక శాతం మాత్రమే. డీఎండీకే నేతృత్వంలో ఏర్పాటు చేసిన మక్కల్ నల కూటమి 6.1 శాతం ఓట్లు సాధించింది. ఒంటరిగా బరిలో నిలిచిన పీఎంకే 5.36, భాజపా 2.86, నామ్ తమిళర్ కట్చి 1.07 శాతం ఓట్లు పొందాయి.త్వరలోనే తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు పొత్తులు, సీట్ల కోసం అప్పుడే కసరత్తు ప్రారంభించాయి. ఈ అంశంపై బీజేపీ-ఏఐఏడీఎంకే మధ్య ఒక అవగాహన కుదిరిందని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా, ఏఐఏడీఎంకే కీలక నేత పళనిస్వామి మధ్య సీట్ల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలనే నిర్ణయానికొచ్చాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో బీజేపీ బలహీనంగా ఉన్న సంగతి తెలిసిందే. అందుకే అసెంబ్లీకి పోటీ చేయబోయే సీట్లు, మంత్రి పదవుల విషయంలో అమిత్ షా ఆచితూచి అడుగులేస్తున్నారు. అక్కడ మొత్తం 234 అసెంబ్లీ సీట్లకుగాను, 56 సీట్లు కావాలని అమిత్ షా పళనిస్వామిని అడిగారు. ఒకవేళ అక్కడ ఏఐఏడీఎంకే-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే మూడు క్యాబినెట్ మంత్రి పదవులు కూడా బీజేపీకి కావాలని అడిగారు. అలాగే పార్టీ తిరుగుబాటు నేతలు పనీర్ సెల్వం, దినకరన్ కు కూడా సీట్లు అడిగినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఎన్డీయే కూటమిలోనే ఇతర పార్టీలకు సీట్ల కేటాయింపుపైనా చర్చించారు. వీటన్నింటిపై పళనిస్వామి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ప్రచారం జరుగుతోంది. పార్టీలో చర్చించి నిర్ణయం చెబుతానని ఆయన అమిత్ షాకు చెప్పారు. అయితే, బీజేపీతో పొత్తు పెట్టుకుంటే తమ పార్టీకి ఇబ్బంది తప్పదని ఏఐఏడీఎంకే నేతలు భావిస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కంట్రోల్ అంతా బీజేపీ చేతుల్లోకి వెళ్తుందని అధికార డీఎంకే విమర్శిస్తున్న విషయాన్ని పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు. మరోవైపు ఎన్డీయే కూటమిలోకి నటుడు విజయ్ స్థాపించిన టీవీకే కూడా చేరే అవకాశం ఉందనే ఇంకో ప్రచారం కూడా జరుగుతోంది. వచ్చే వేసవిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి ఏ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో తెలుస్తుంది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ఎన్డీయే కూటమిలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. గత కొంతకాలంగా రాష్ట్ర బీజేపీని ఉరకలెత్తించిన మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై, ఎన్నికల వ్యూహకర్తగా పేరున్న ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ ఇద్దరూ ఈసారి ప్రత్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అన్నాడీఎంకే తో పొత్తు కుదిరినందున సీట్ల సర్దుబాటు , అంతర్గత సమీకరణాల దృష్ట్యా వీరిద్దరూ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది. పళని స్వామికి.. వీరికి సరిపడని రాజకీయాలు ఉన్నాయి. అన్నా డీఎంకేతో పొత్తు కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి అన్నామలై గతంలో వైదొలగారు. ఎడప్పాడి పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకేతో పొత్తు పునరుద్ధరణకు అన్నామలై వైఖరి కొంత అడ్డంకిగా ఉందని భావించిన బీజేపీ అధిష్టానం, అతన్ని పక్కన పెట్టింది. ఇప్పుడు ఏకంగా ఎన్నికల బాధ్యతల నుంచే తప్పించింది. రాష్ట్రంలో కూటమి గెలుపు కోసం ఆయన పర్యవేక్షణ బాధ్యతలకు మాత్రమే పరిమితం కానున్నారు. మరోవైపు, ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ కూడా ఈసారి ఎన్నికల్లో పోటీ చేయకూడదని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఇద్దరు కీలక నేతలు పోటీ నుంచి తప్పుకోవడం అధికార డీఎంకే కూటమికి వ్యూహాత్మకంగా లాభిస్తుందా లేక ఎన్డీయేలోని ఇతర అభ్యర్థులకు బలం చేకూరుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. అటు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ కూడా బలంగా పుంజుకుంటున్న తరుణంలో క్షేత్రస్థాయిలో ఓట్ల చీలికను అరికట్టడమే లక్ష్యంగా బీజేపీ-అన్నాడీఎంకే కూటమి ఈ త్యాగాల వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 5.43 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 2021 శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి 2.09 కోట్ల ఓట్లను, అన్నాడీఎంకే 1.53 కోట్ల ఓట్లను పొందింది. 2024 లోక్ సభ ఎన్నికల్లో 22 నియోజక వర్గాల్లో ప్రత్యక్షంగా పోటీ చేసిన డీఎంకే 1.17 కోట్ల ఓట్లను పొందింది. 39 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అన్నాడీఎంకే 1.05 కోట్ల ఓట్లను పొందింది. ఒంటరిగా పార్టీల ఓటు బ్యాంకును పరిగణనలోకి తీసుకుంటే ఏ పార్టీ కూడా 2కోట్ల ఓటు బ్యాంకును అందుకోలేదు.ఎన్నికల రాష్ట్రాలకు బడ్జెట్‌లో వరాలు : త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు బడ్జెట్‌లో కేంద్రం వరాలు కురిపించింది. తమిళనాడుకు అరుదైన ఎర్త్ కారిడార్లు, హైస్పీడ్ రైలు కనెక్టివిటీ లైన్లు, టూరిజం ప్రోత్సాహకాలు, పంటలకు మద్దతు పథకాలను ఇవ్వగా, బెంగాల్‌కు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, హైస్పీడ్ రైలు లింక్, ఇండస్ట్రియల్ కారిడార్ నోడ్, పలు టూరిజమ్ ప్రాజెక్టులను కేంద్రం ప్రకటించింది. ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఈ వరాలు కురిపించినట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



**ఇస్కా రాజేష్ బాబు,**
సీనియర్ జర్నలిస్ట్ ,
93973 99298

## బార్లను లాటరీ తో ఎంపిక చేసిన జాయింట్ కలెక్టర్ నవీన్.



**మచిలీపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల జిల్లావ్యాప్తంగా మిగిలిపోయిన 11 బార్ల దరఖాస్తులకు లాటరీ విధానాన్ని నిర్వహించారు. 6 బార్లకు మొత్తం 37 దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ గురువారం లాటరీ విధానంతో ఎంపిక చేశారు. 2026- 28 సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న మొత్తం 11 బార్లకు 6 బార్లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో ఐదు బార్లకు, గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 1 బారు కు లాటరీ విధానంలో లైసెన్సు లు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మంజూరు చేశారు. కనీసం నాలుగు దరఖాస్తులు రాని ఐదు బార్ల ఎంపిక చెయ్యలేదు.గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 4 బార్లకు, పెడన మున్సిపాలిటీ పరిధిలో 1 కి దరఖాస్తులు రాకపోవటంతో వాటికి లాటరీ విధానంను రద్దు చేస్తున్నట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.


## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం స్వాతిథియేటర్,భవానీపురం మరియు సత్య డిజిటల్స్, రామమందిరం, ఏలూరు రోడ్డు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.స్వాతి థియేటర్,భవానీపురం మరియు సత్య డిజిటల్స్, రామమందిరం, ఏలూరు రోడ్డు లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంకటహార చతుర్దశి సందర్భంగా దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ అమ్మవారి ఆలయంలో గురువారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని పాత యాగశాల వద్ద ఆలయ అర్చక నేతి ప్రసాద్ మరియు అర్చక బృందం మరియు వైదిక కమిటీ పర్యవేక్షణలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. సీనా నాయక్ పాల్గొని ఘనంగా పూజా కార్యక్రమము నిర్వహణ..ప్రతి తెలుగు మాసంలో వచ్చే సంకటహర చతుర్థి రోజున శ్రీ గణేష్ మహారాజ్ కి గణపతి హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా సామాగ్రితో ఆరాధనలు చేసి, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు.దేవస్థానం వైదికకమిటీ సభ్యులు ఈ పూజా కార్యక్రమాలను ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా నిర్వహించారు. శ్రీ వినాయక స్వామికి విశేష పూజలు చేసి, భక్తులకు అనుగ్రహాశీస్సులు అందించారు. సంకటహర చతుర్థిని పురస్కరించుకుని భక్తులు లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి, విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు.

## జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ సతీష్‌కుమార్‌కు పిత వియోగం



**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ వైద్య జిల్లా కో--ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.బి.సతీష్‌కుమార్‌కు పిత వియోగం ఏర్పడింది. సతీష్‌కుమార్ తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కో--ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ కేడర్ డెప్యూటీ రిజిస్ట్రార్ శీలం బాలస్వామి(73) మతి చెందారు. ఆయన భౌతిక ఖాయానికి డీఎం అండ్ హెచ్ఓ యుగంధర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ సతీష్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు.

## ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయం

**కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్--ఏ బ్లాక్, రాజరాజేశ్వర కాలనీ,శ్రీరామ్ నగర్--ఏ బ్లాక్,8వ బెటాలియన్, కొత్తగూడ,గోల్డెన్ తులిప్,కావూరి హిల్స్, పత్రిక నగర్, గఫుర్ నగర్ తదితర కాలనీల్లో రూ.3 కోట్ల 91 లక్షల 80 వేల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హామీద్ పటేల్,రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి సౌకర్యవంతమైన రవాణా లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారనేది ముమ్మాటికీ నిజం



**కోడూరు, ఫిబ్రవరి 5 (వార్తా ప్రభ) :**తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజమని సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా జగన్ బుకాయిస్తున్నారని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య అన్నారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారని, దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుతు న్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్సీ వేయగానే గగ్గోలుపెడుతున్నారంటే వీళ్ళకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమయిందన్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పిఏపీఎస్ అధ్యక్షులు పూత బోయిన, కరుణకుమార్ , కాగిత రామారావు, జరుగు ఆదినారాయణ, అప్పికట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగం.

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్త ప్రభ (ఫిబ్రవరి 4):**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అనుమగల్ బస్తీ మరియు సాయిబాబా కాలనీల్లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే అంచనా వ్యయం సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అధికారులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగోపుల వెంకట చలపతి ఆధ్వర్యంలో అన్న సమారాధన పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని.



**కలిదిండి ఫిబ్రవరి 5 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం ,కలిదిండి మండలం ఎస్ఆర్పి అగ్రహారం గ్రామంలో సాయిబాబా గుడి దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతి సహకారంతో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ, సమాజంలో అన్నదానం మహా పుణ్యకార్యమని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సమరసతను, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అన్న సమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నల్లగోపుల వెంకట చలపతిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

# గోదావరి పుష్కరాలు 2027!!

- క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణ
- ఘాట్ల రూపురేఖలపై ఆరా
- పకడ్బందీగా పుష్కర ఏర్పాట్లు
- గౌతమేశ్వర తీరంలో అభివృద్ధి పనులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రాబోయే 2027 గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని పలు కీలక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం అంతర్గాం మండలంలోని గోలివాడ, రామగుండం (గోదావరిఖని) పుష్కర ఘాట్, రామగిరి మండలంలోని సుందిళ్ల ఘాట్ అలాగే మంథనిలోని చారిత్రాత్మక గౌతమేశ్వర ఆలయ పుష్కర ఘాట్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్‌ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, రక్షణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, పుష్కరాల నాటికి పనులన్నీ పకడ్బందీగా పూర్తికావాలని ఆదేశించారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నది పరివాహక ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు, నూతన నిర్మాణాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని కలెక్టర్‌కు క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, క్రమశిక్షణతో నిర్వహించడమే లక్ష్యమని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేస్తూ, పారిశుద్ధ్యం, భద్రతకు పెద్దపీట వేయాలని అధికారులను కోరారు.

# రామగుండం ప్రచారంలో మాజీ ఎమోషనల్!!

- కన్నీటి పర్యంతమైన కోరుకంటి చందర్
- ఎమ్మెల్యేగా గెలిచా.. అప్పుల్లో మిగిలా
- నా దగ్గర డబ్బు లేదు.. అభివృద్ధి మాత్రమే ఉంది
- ఓటును అమ్ముకోవద్దు అని మాజీ ఎమ్మెల్యే ఆవేదన





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భావోద్వేగపూరిత ప్రసంగం ఇప్పుడు స్థానికంగా పెను సంచలనంగా మారింది. ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ జీవితంలో ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజల ముందు ఉంచారు. తాను ప్రస్తుతం రెండు కోట్ల రూపాయల అప్పుల్లో ఉన్నానని, ఈ మాట చెబితే ఎవరూ నమ్మకపోవచ్చు కానీ ఇదే పచ్చి నిజమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన స్వార్థం చూసుకోకుండా, రాబోయే తరాలు గుర్తుంచుకునేలా రామగుండం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ రూపు రేఖలు మార్చడానికి అహర్నిశలు శ్రమించానని, కేవలం ప్రజల బాగు కోసమే పరితపించానని చెబుతూ ఆయన గద్గద స్వరంతో మాట్లాడారు. ఎన్నికల వేళ ఓటు అనే ఆయుధాన్ని కేవలం కొద్దిపాటి డబ్బుల కోసం అమ్ముకోవద్దని, అది మీ భవిష్యత్తును తాకట్టు పెట్టడమేనని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని చూసి, నిజాయితీని నమ్మి ఓటు వేయాలని, డబ్బు ప్రలోభాలకు లొంగిపోవద్దని ఆయన కన్నీళ్లతో అభ్యర్థించారు. ఒక ప్రజాప్రతినిధిగా తన దగ్గర ఇప్పుడు ధనం లేకపోయినా, చేసిన అభివృద్ధి పనుల రూపంలో ప్రజల గుండెల్లో చోటు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సెంటిమెంట్ ప్రసంగం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అటు రాజకీయ వర్గాల్లో ఇటు సాధారణ ప్రజల్లో పెద్ద చర్చకు దారితీసింది.

# సింగరేణి సెక్యూరిటీ గార్డుల రక్షణ కరువు!!

- సమస్యల వలయంలో కాంట్రాక్టు కార్మికులు
- ఖాకీ యూనిఫాం లేదు.. చేతిలో టార్చ్ లేదు
- భద్రత లేని భద్రతా దళం
- కర్ర లేదు.. కుర్చీ లేదు
- దొంగల దాడులతో సింగరేణి గార్డుల విలవిల
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. గాలికొదిలేసిన యాజమాన్యం

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి కాలరీస్ సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల జీవితాలు ప్రస్తుతం అభద్రతలో మగ్గుతుండటం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. నిబంధనల ప్రకారం కాంట్రాక్టు ఏజెన్సీలు అలాగే సంస్థ యాజమాన్యం కలిసి అందించాల్సిన కాకి యూనిఫాం, బూట్లు, తలపాగా వంటి కనీస వస్త్రధారణ కూడా లేకపోవడంతో కార్మికులు కలర్ డ్రెస్సుల్లో విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి తోడు రాత్రి వేళల్లో గస్తీ కాసేందుకు అత్యవసరమైన టార్చ్ లైట్లు, ఆత్మరక్షణ కోసం చేతిలో కనీసం కర్ర కూడా లేకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారుతోంది. గంటల తరబడి విధుల్లో ఉండే వీరికి కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా అందుబాటులో లేకపోవడంతో శారీరక శ్రమ రెట్టింపవుతోంది. చీకటిని ఆసరాగా చేసుకుని వస్తున్న దొంగలను అడ్డుకునే క్రమంలో తగిన రక్షణ పరికరాలు లేక వారు దాడులకు గురవుతూ తీవ్ర గాయాల పాలవుతున్నారు, కొన్ని సందర్భాల్లో ఈ దాడులు ప్రాణాపాయ స్థితికి కూడా దారితీస్తున్నాయి. అడవుల మధ్య ఉండే గనుల వద్ద విష సర్పాలు, అడవి పందుల నుంచి రక్షణ పొందేందుకు కనీసం రెయిన్ కోట్లు గానీ, గం బూట్లు గానీ లేకపోవడం వారిని నానా అవస్థలకు గురిచేస్తోంది. బాధ్యత గల ప్రభుత్వ సంస్థలో కాంట్రాక్టర్ల దోపిడీ పర్వం ఇలాగే కొనసాగడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. శ్రమను దోచుకోవడమే తప్ప, ప్రాణాలకు భద్రత కల్పించడం లేదని, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం చక్కటి ఆలోచనతో స్పందించి వెంటనే యూనిఫాం పంపిణీ చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. సెక్యూరిటీ గార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారికి అవసరమైన అన్ని రక్షణ పరికరాలను అందజేసి భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్ని ఏరియాల నుంచి విజ్ఞప్తులు, డిమాండ్స్ వెల్లువెత్తుతున్నాయి

# సూర్యోదయ కాలనీ--వీరన్నగుట్ట సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ.



**ఎల్బీనగర్ /వార్త ప్రభ (ఫిబ్రవరి 4):**మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ, వీరన్నగుట్ట వాసులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. సూర్యోదయ కాలనీలో సబ్ రోడ్లకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని, వీరన్నగుట్టలో డ్రైనేజీ--రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .., సూర్యోదయ కాలనీలో నూతన సీసీ రోడ్ల మంజూరుకు సహాయ సహకారాలు అందిస్తామని, వీరన్నగుట్టలో ఎన్ని అడ్డంకులు వచ్చినా పనులు త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నాయికోటి సులోచనకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి:**
కొత్తపేట డివిజన్ బీజేపీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ మాతృమూర్తి నాయికోటి సులోచన అనారోగ్య కారణంగా నిన్న రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలతో ఘననివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు ద్రోహం చేసిన మాధవ్ రెడ్డికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ - బీసీ జేఏసీ తీవ్ర ఖండన



**ఎల్బీనగర్/వార్తా ప్రభ(ఫిబ్రవరి 4):**సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న మాధవ్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ కేటాయించడం తీవ్ర ద్రోహమని మండిపడ్డారు. బీసీల హక్కులను కాలరాసిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ తన అసలు వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. బీసీ సమాజం ఈ విషయాన్ని గమనించి తగిన విధంగా స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పాల్గొన్నారు.

## సింగరేణి మూలస్తంభం కార్మికుడే!!

- సంక్షేమమే లక్ష్యం.. సమస్యల పరిష్కారమే మార్గం
- కార్మికుల కష్టంలో తోడుగా నిలుస్తున్నాం
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులే నిజమైన మూలస్తంభాలని రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం గోదావరిఖనిలోని ఆర్జీవన్ పరిధిలో ఉన్న ఓసిపీ-5 గనిని సందర్శించిన ఆయన, కార్మికులతో నిర్వహించిన 'ఆత్మీయ పలకరింపు' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి కార్మికుడిని పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గనిలో పని వాతావరణం, కార్మికులు ఎదుర్కొంటున్న వసతుల లేమి, అలాగే సంక్షేమ పథకాల అమలుపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. కఠిన పరిస్థితుల్లోనూ చెమటోడ్చి సంస్థకు లాభాలు చేకూరుస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ వారికి బలమైన భరోసా ఇచ్చారు. కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, గని అధికారులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్మికుల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న ఈ చొరవ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# కదం తొక్కండి!!

**సమ్మెను విజయవంతం చేయండి**

**గర్జించిన సింగరేణి ఐక్యవేదిక పోస్టర్ విడుదల**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. గోదావరిఖని హెచ్.ఎం.ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సమ్మె వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. సమ్మె సన్నాహకంగా ఫిబ్రవరి 6న జిడికె-2, 7న శ్రీరాంపూర్, 9న భూపాలపల్లి, 10న కొత్తగూడెం గనులపై గేట్ మీటింగులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రిహాజ్ అహ్మద్, కుమారస్వామి, మాతంగి రాయమల్లు, కె.విశ్వనాథ్, ఏడుకొండలు, అంబాల మహేందర్ తదితరులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు.

## అన్న క్యాంటీన్ అడ్వైజర్ కమిటీ ప్రమాణ స్వీకారం.



**మచిలీపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం అన్న క్యాంటీన్ అడ్వైజరీ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలో మంత్రి కొల్లు రవీంద్ర ,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు లు పాల్గొన్నారు. మొదటిగా మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్లో అన్నా క్యాంటీన్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నా క్యాంటీన్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా 27వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము , మెంబెర్స్ గా పిన్నింటి సీతమ్మ , ఉడతు శ్రీనివాసరావు, నాంచారయ్య తో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి కొల్లు రవీంద్ర అన్న క్యాంటీన్లో టిఫిన్ చేసి స్థానికులతో నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించే మహోన్నత లక్ష్యంతో అన్న క్యాంటీన్ వ్యవస్థను ప్రారంభించాం అని, ఆ లక్ష్యాల మేరకు నాణ్యమైన ఆహారం అందించేలా చూడాల్సిన బాధ్యత కమిటీ తీసుకోవాలి రవీంద్ర తెలిపారు.

## సామ నగర్ కాలనీలో రూ.68 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన.

**- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి .**



**ఎల్బీనగర్ /వార్త ప్రభ(ఫిబ్రవరి 4):**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సామ నగర్ కాలనీలో రూ.68 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులలో వర్గలలో చైతన్యం, పోరాటలతోనే హక్కులు కాపాడుకోవచ్చు

## -ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి




**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** కార్మికులు రక్తన్ని చిద్దించి సాధించిన 44లు చట్టాలను నేడు మాతల ముసుగులో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి నేడు 29 చట్టాలుగు విభవించి 4 లేబర్ కోడ్డులను ఏప్రియల్ 1వ తేది నుండి అములు చేయాడని సిద్ధమైందని వాటిని నిలవరించేందుకు సంఘటిత, ఆసంఘటిత కార్మికులు పోరాటలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి అధ్యక్షుడు రావులపల్లి రవిందనాద్ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక విడిధి పంక్షన్ హాల్‌లో ఏఐటియుసి కృష్ణాజిల్లా 12వ మహాసభను కామ్రేడ్ కొరాఠి నరసింహారావు ప్రాంగణంలో రాష్ట్ర జిల్లా కన్వీనర్ కొఠారి రమణ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పట్టణంలో ఏఐటియుసి కార్మికులు పదర్శన నిర్వహించి సభ ప్రాంగణలోని ఏఐటియుసి జెండాను రాష్ట్ర వర్కింగ్ ప్రసిండెంట్ చలసాని వెంకటరామరావు అవిష్కరించారు. అనతరం జరిగిన మహా సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్యతో కలసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవింద్రనాద్ మాట్లాడుతూ 1926లో బ్రిటిష్ కాలంలోనే ఏఐటియుసి ట్రైడ్ యూనియన్‌గా గుర్తింపు పొందిందన్నారు. అనాటి నుండి ఏఐటియుసి ఇతర సంఘలతో కలసి అనేక పోరాటలు చేసి 44 కార్మిక చట్టాలను తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. నేడు మతోన్మద పార్టీ అయిన బిజెపి వాటిని రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తు వాటి స్థానంలో 29 చట్టాలు మార్చి, వాటిని 4 లేబర్ కోడులగా విభజించి ఏప్రియల్ 1వ తేది నుండి అములు చేసేందకు సిద్ధమైందన్నారు. ఈ చట్టం అములు అయితే కార్మికలకు రక్షణ పూర్తిగా పోతుందన్నారు. ఇలాంటి చర్యలకు బిజెపి పునుకుందన్నారు. ఈ నెల 12వ తేదిన దేశవ్యాప్తంగా 12 జాతీయ కార్మిక సంఘులు, 1400ల ఫెడరేషన్‌లు 4 లేబర్ కోడులకు వేతిరకంగా చేస్తున్న సమ్మెకు ప్రతి కార్మకుడు పాల్గొలని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా అధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు ఏఐటియుసి రాష్ట్ర నాయకులు నాగఅంజనేయులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిచ్చయ్య, రాష్ట్ర రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర సహయ కార్యదర్శి నక్క రమేష్‌బాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డడ ప్రసాద్, జిల్లా నాయకులు టి.తాతయ్య, జిల్లా కన్వనీర్ లింగం ఫిలిఫ్, పట్టణ ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ -కమ్మ సత్రం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

● చైర్మన్ సూరపనేని బాబి, కమిటీ సభ్యులను అభినందించిన ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి, కూటమి నేతలు..





**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురంలోని కమ్మవారి సత్రం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. కమిటీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన సురపనేని శరత్ కుమార్ (బాబి), ఇతర సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నేతలు అభినందించారు. ఈ సందర్భంగా రావి, కూటమి నేతలు మాట్లాడుతూ ప్రజలందరికీ మరింత ఉపయోగపడేలా కూటమి ప్రభుత్వ సహకారంతో, కమ్మ సత్రాన్ని అభివృద్ధికి నేడు బాధ్యతలు చేపట్టిన నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన సూచించారు. సత్రం అభివృద్ధికి కమిటీ సభ్యులు చేసే కృషిలో తామంతా సహకారం అందిస్తామని కూటమి నేతలు పేర్కొన్నారు. కులాలకు అతీతంగా, అందరికీ సౌకర్యవంతమైన వసతులు ఉండేలా సత్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, చైర్మన్ బాబి కమిటీ సభ్యులు తెలిపారు. చైర్మన్ బాబీతో పాటుగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు, నంగి గడ్డ మస్తాన్ తుమ్మల సుబ్బారావు కే ఆదినారాయణ, గొర్రెల ప్రసన్న, రెడ్డి ఝాన్సీ, వి. గీతా, కే. ఫణి ప్రియ, అన్నపురెడ్డి కనకదుర్గ లను స్థానిక పెద్దలు, కూటమి నాయకులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహ న్రావు, పంద్రాజు సాంబశివరావు, లింగం ప్రసాద్, దేవాది నాగేశ్వం రావు, పట్టణ ప్రముఖులు కంభంపాటి రవి, మన్నెం భవాని శంకర్, ఈఓ లు గంగు శిరీషా, యార్లగడ్డ వాసు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయండి..

## -ఇంజినీరింగ్ అధికారులకు మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఆదేశాలు

**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘ పరిధిలో గురువారం రోజున మున్సిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ 28వ వార్డును క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా 28వ వార్డులో రూ.1.50 కోట్లతో వాంబే కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కమీషనర్ పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే వాంబే కాలనీలో మంచినీటి సరఫరా పరిస్థితిని కూడా ఆయన సమీక్షించారు. అలాగే వార్డులోని అన్ని వీధుల్లో యాంటీ లార్వల్ యాక్టివిటీస్ ఫాగింగ్ రెగ్యులర్ గా చేయించవలసిందిగా శానిటేషన్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. తరువాత న్యూ ఇందిరా నగర్ కాలనీ నందు కూడా రూ.1.50 కోట్లతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కమీషనర్ పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. మరియు న్యూ ఇందిరా నగర్ కాలనీ నందు మంచినీటి సరఫరా పరిస్థితిని కూడా



ఆయన సమీక్షించారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల ఆరోగ్య భద్రతకు మున్సిపాలిటీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా జగన్ పరామర్శ యాత్రలు.. !

## -కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు

**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న నిరంతర కృషిని చూసి ఓర్వలేక జగన్ కులాలను, మతాలను రెచ్చగొట్టేవిధంగా మాట్లాడుతున్నారని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు అరోపించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శకి వెళ్లిన సందర్భంలో కూటమి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఈరోజున జగన్మోహన్ రెడ్డి అధికారం పోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లోని కులాలు మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఆంధ్రప్రదేశ్లో శాంతి భద్రతలు భంగం కలిగే విధంగా ప్రయత్నం చేస్తున్నాడు జగన్మోహన్ రెడ్డి ఒక్క విషయం గుర్తు పెట్టుకో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా తెలివి గల వారు నువ్వు చెప్పే ఈ కళ్ళ బొల్లి కబుర్లు ప్రేమ ప్రజలు నమ్మరు అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు ఇతర అగ్రకులాల వారిని ఏ రకంగా హింసించి వేధించి ఆత్మహత్య చేసుకున్న విధంగా ప్రేరేపించి మరియు కొంత మందిని చంపిన నీచమైన చరిత్ర గత మీ ప్రభుత్వానికి ఉందని అరోపించారు. కూటమి ప్రభుత్వంపై ఏవైతే ఆరోపణలు జగన్మోహన్ రెడ్డి చేస్తున్నాడో తమ పరిపాలన కాలంలో ఆరోజు తమ యొక్క




హయాములో జరిగిన ఆయన సంగతి జగన్మోహన్ రెడ్డి మర్చిపోవచ్చేమో గాని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మాత్రం మర్చిపోలేదని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూసే నీలాంటి రాజకీయ నాయకుల విన్యాసాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సూక్ష్మంగా పరిశీలిస్తున్నారని సంగతి గుర్తు పెట్టుకో జగన్మోహన్ రెడ్డి అని హెచ్చరించారు.

# సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నివారణ రోడ్డు భద్రత చట్టాలపై అవగాహన



**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి. ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో, గుడివాడ రూరల్ సీఐ ఎస్.ఎల్.ఆర్. సోమేశ్వరరావు పర్యవేక్షణలో బిల్లపాడు హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్. చంటి బాబు మరియు పోలీస్ సిబ్బంది సైబర్ క్రైమ్, బాల్యవివాహాల నివారణ, రోడ్డు భద్రత, శక్తి టీం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను లేదా శక్తి టీంను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిల్లపాడు హైస్కూల్ హెచ్‌ఎం బొబ్బిలి సూర్య నాగేశ్వరరావు, గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరు బడిని కాపాడుకుందాం..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, ఊరుబడిన కాపాడుకుందాం కార్యక్రమం పోస్టర్ ను మండల శాఖ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి లీల మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విద్యార్థులను రాబోవు విద్యా సంవత్సరానికి నమోదును పెంచి వూరి బడిని కాపాడాలని, పిల్లలు ఉంటేనే ఉపాధ్యాయులు ఉంటారని కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా ఈ కార్యక్రమా శ్రీన్ని విజయవంతం చేయాలని కోరారు అదేవిధంగా ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు 12వ వేతన సంఘాన్ని నియమించాలని, 29% మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని మరియు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉంచిన సరెండర్ లీవ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నందం భారతి, ప్రధాన కార్యదర్శి చాగర్ల రామారావు,యూటీఎఫ్ సభ్యులు జెడ్ ఎస్ ప్రభుదాస్ , బయ్యారపు సుబ్బారావు, జామా మోహన్ రావు, దయ దని , శ్రీమతి సుమలత , అనూష, ఝాన్సీ, భూతరాజు, లింగయ్య పాల్గొన్నారు.

# బీసెంటురోడ్డులో పార్కింగ్ సమస్యను పరిష్కరించండి

## క్లాత్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ







**విజయవాడ(జి.కొండూరు),ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** బీసెంటురోడ్డులో నెలకొన్న పార్కింగ్ సమస్యను పరిష్కరించి తమ రిక్షాలు, ఆటోల ద్వారా దుస్తులను యజమాను లకు సులభంగా అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ది బీసెంట్ రోడ్డు క్లాత్ ముఠా యూనియన్ (ఎఐటియుసి) అనుబంధం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలియజేశా రు.ఈ నిరసన కార్యక్రమానికి ఎస్.కరుణాకర్, ఓబులేసు, కొండారెడ్డి, బసవయ్య నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా క్లాత్ ముఠావర్కర్స్ యూనియన్ తరపున మేస్త్రీ కె.వెంకటేశ్వరరెడ్డి, సహాయమేస్త్రీ ఎం.కాశీ మాట్లాడుతూ బీసెంటు రోడ్డులో తమ ముఠా ఆధ్వర్యంలో గడిచిన ఐదారు దశాబ్దాలుగా క్లాత్‌ముఠా ద్వారా వస్త్ర వ్యాపారులకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వస్త్రాల బ్యాగులు తీసుకెళ్లి అందిస్తున్నామన్నా రు.బీసెంటురోడ్డులో ఇటీవలకాలంలో బాగా రద్దీ పెరిగిందనీ, పార్కింగ్ వ్యవస్థ సరిగా లేకపోవటం తో సగటు మనిషి నడవటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.తమ వాహనాలు ఆయా దుకాణాల వద్దకు వెళ్లే అవకాశం లేకపోవటంతో సుమారు 20 నుంచి 50 మీటర్ల దూరం వరకూ సరుకును మోసుకెళ్లాల్సివస్తోందన్నారు. రిక్షా, ఆటోలు వెళ్లేందుకు అవకాశం ఉంటే ఈ భారాన్ని తగ్గించినవారవుతు న్నారన్నారు. వందలాది క్లాత్ ముఠా కార్మికులు ఈ సమస్యలను ఎదుర్కొంటు న్నామని అన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు తమ సమస్యలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని క్లాత్ ముఠా వాహనాలు నేరుగా సరుకు దింపే దుకాణాలను వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో పెద్దఎత్తున ముఠా కార్మికులు పాల్గొన్నారు

**12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి:** కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి నాయకులు ఎం.సాంబ శివరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్. శ్రీరామచంద్ర మూర్తి, కార్యదర్శి ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీసెంటురోడ్డులో క్లాత్ ముఠా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ముఠా రిక్షాలు, ఆటోలు దుకాణాల వద్దకు వెళ్లే అవకాశం లేకపోవటంతో అదనపు శ్రమగా చాలాదూరం సరుకును మోయాల్సి వస్తుందన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు గురువారం ఘనంగా జరిగాయి. పూజల్లో పలువురు దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు. హోమ పూజల్లో దేవస్థానం యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, ఆలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు కరెంట్ కష్టాలు తిరునున్నాయి

## -శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల ప్రజలకు కరెంట్ కష్టాలు తిరునున్నాయి నాణ్యత మైన విద్యుత్ అందిస్తామని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గరిశపూడి పంచాయతీ దోమలగొంది గ్రామంలో ఆరు కోట్ల 83 లక్షలు వ్యయంతో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ 33/11 కేవ్ నూతన విద్యుత్ ఉప కేంద్రానికి ఎమ్మెల్యే కాగిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశం లో కాగిత మాట్లాడుతూ కృత్తివెన్ను మండలంలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కోతలు నివారణకై కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా ఈ ఉప కేంద్రం నిర్మాణం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ ఆపరేషన్ మచిలీపట్నం వివి చిరంజీవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ మచిలీపట్నం జి గోవిందరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ పి విజయ భాస్కర్, కన్స్ట్రక్షన్స్ ఏడిఈ కే నారాయణరావు, ఏడిఈ ఆర్కే మాణిక్యాలరావు,కృత్తివెన్ను ఏఈ లక్ష్మీ రాజేష్, గరిశపూడి, నిడమర్రు సర్పంచులు నాగిడి నాగర్జున,బస్వాని బంగారాజు, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చంద్రమౌళి,డిసీ చైర్మన్ నెక్కంటి భాస్కరావు వైస్ డీసీ బొర్రా ఏడుకొండలు నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చేకూరి వెంకట్రావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాదం రెడ్డి కొండ జిల్లా అధికారి ప్రతినిధి కూనసాని వెంకటరత్నం (చిన్న) సూరగని బ్రహ్మం మండల బిజెపి కన్వీనర్ యేసు రాజునిడమర్రు పంచాయతీ టీడీపీ అధ్యక్షులు వేముల హరిబాబు గరిశ పూడి పంచాయతీ మాజీ సర్పంచ్ బొమ్మిడి బాలకృష్ణ వాటాల నాగార్జున, కూటమి నాయకులు, విద్యుత్ శాఖల అధికారు లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా గుడివాడ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసులు



**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** గురువారం సాయంత్రం నలంద ఉన్నత పాఠశాల లో కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ మరియు గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, ఉమ్మడి క్రష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, మానవతా సభ్యులు బ్రహ్మయ్య, రాజగోపాలరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ బహుమతులుగా 500, 300 రూపాయల నగదు, మెమెంటో, సర్టిఫికెట్లు ఇచ్చి, విద్యార్థినీ విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు యొక్క అవసరం తెలియపరచడం జరిగింది.

# రైతులే స్వయంగా ఈ- పంట నమోదు చేసుకోవచ్చు

## -మండల వ్యవసాయ అధికారిణి అనంతలక్ష్మి



**గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** రైతులే స్వయంగా ఈ- పంట నమోదు చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారిణి బి. అనంతలక్ష్మి తెలిపారు. గురువారం గుడివాడ రూరల్ మండలం లోని పలు గ్రామలలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు సాగు చేసిన అన్నీ పంటల వివరాలను శాస్త్రీయంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో జిల్లాలోని ప్రతి సర్వే నెంబరులో సాగు చేసిన పంట వివరాలను ఈ- పంట యాప్ ద్వారా నమోదు చేయడం తప్పనిసరి అన్నారు. సాగు వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేసుకొనవచ్చుని, వీటిని రైతు సేవ కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరిస్తారన్నారు. ఒకవేళ వివరాలు తప్పుగా ఉంటే గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు.

# ఆశీస్సులు అందించిన సీనియర్ టిడిపి లీడర్ నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్‌ఎస్ టీవీ ప్రసాద్ )

**విస్సన్నపేట,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవికి విస్సన్నపేట మండల సీనియర్ టిడిపి లీడర్ నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్ ఎస్ టి వి ప్రసాద్ ) పట్టు శాలువాతో సన్మానించి సుగంధ పరిమళాలు వెదజల్లే పువ్వుల బొకే అందించి జన్మదిన ఉత్సవశీ సందర్భంగా తమ ఆశీస్సులు అందించారు.



# పడమట వీధిలో నూతన ట్రాన్స్ ఫార్మ్ ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాద్



**పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణంలో పడమట వీధి లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకి శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరం అధ్యక్షులు జక్కుల మల్లిఖార్జునరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పెడన పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారంలో అందరి సహకారంతో కృషి చేస్తామని అన్నారు మాపై ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం మద్దతు పలికిన ప్రజల సమస్యల తీర్చడమే మేము లక్ష్యంగా పని చేస్తున్నామని సమస్య పరిష్కారం అయినప్పుడు మనస్సు తృప్తిగా ఉంటుంది అని అన్నారు వైసీపీ నాయకులు ఆవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని అన్నారు ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు మాటతీరు,వ్యవహార తీరు మారకపోవడం బాధాకరమని అన్నారు ప్రతి ఒక్కరు సోలార్ పవర్ ను వినియోగించుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరం కమిటీ సభ్యులు ఇక్కడ ట్రాన్స్ ఫార్మర్ అవసరం ఉందని తెలియజేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో సమస్య పరిష్కారంలో అధికారాలు సహాయం ఎంతో ఉందని అన్నారు పడమట వీధిలోని సమస్యలను త్వరలోనే పరిష్కార మార్గాలు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు అలాగే ప్రధాన సమస్య అయిన గ్రామ కంఠం సమస్య కూడా త్వరలోనే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారని అన్నారు అలాగే పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గార్ల సహకారంతో త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని అన్నారు పెడన పట్టణంలో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కలంకారీ క్లస్టర్ ఏర్పాటు కూడా త్వరలోనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా హేమసుందరమూర్తి ఏఈ ఏడుకొండలు కాంట్రాక్టర్ అర్జా సత్యనారాయణ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య తదితరులు ప్రసంగించగా కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన మందిరం సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఎం.పి.జి. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు

**కాకినాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** ఎం.పి.జి. ఇంపాక్ట్ ఫౌండేషన్ స్థాపకులు, నెదర్లాండ్స్ దేశస్తులు పియర్ గూలెన్, మారియల్ గూలెన్ గురువారం జెఎన్టియును సందర్శించారు. ఎం.పి.జి. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులను జేఎన్టీయూకే కాన్ఫరెన్స్ హాలులో పియర్ గూలెన్, మారియల్ గూలెన్ స్వయంగా కలిసి అభినందించారు. యూనివర్సిటీ రెక్టార్ పి. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులతో ఇంజనీరింగ్ చేరిన విద్యార్థులను గుర్తిస్తూ ఉపకార వేతనాలు అందిస్తున్న ఎం.పి.జి. ఇంపాక్ట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఇంటర్న్షిప్ వంటి కార్యక్రమాలు కూడా చేపడితే మరింత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. భవిష్యత్తులో రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకునే అంశంపై కూడా చర్చించినట్లు తెలిపారు. సీనియర్ ప్రొఫెసర్ ఉదయ్ భాస్కర్ జేఎన్టీయూకే చరిత్రను విదేశీ ప్రతినిధులకు వివరించారు. పియర్ గూలెన్ మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థలకు జేఎన్టీయూకే యాజమాన్యం సహకరించడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఎం.పి.జి.ఇంపాక్ట్



ఫౌండేషన్ ప్రతినిధి మధునాపంతుల కిరణ్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం నుండి పదిమంది విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన -విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజు, పుస్తకాలు, ల్యాప్టాప్ ఖర్చులను సంస్థ భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# పదిరోజులకే బీటలు వారిన గురివిందగుంట-కవిపురం బీటీ రోడ్డు

**పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** పెడన మండలం గురివిందగుంట నుండి కవిపురం నకుఏర్పాటు చేసిన బీటీ రోడ్డు అప్పుడే ఛిద్రం అయింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు 80 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ రెండు గ్రామాల మధ్య రెండవ మలుపు వద్ద పరిస్థితి అధ్వానంగా ఉంది. నాణ్యత ప్రమాణలకు తిలోదకాలిచ్చి అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కు అవడం వల్లే రోడ్డుకు ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పట్టుమని పది రోజులు కూడా కాలేదు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు వచ్చి పరిశీలించనూ లేదు. ఈలోపుగానే ఇలా తయారయింది ఈరోడ్డు పరిస్థితి. ఈసంవత్సరం జనవరి 28 న ఈ రోడ్డు వేశారు. బీటీ రోడ్డు బీటలు వారి పగుళ్ళు ఇచ్చినది. దీనికి బాద్యులు పంచాయతీ రాజ్ అధికారులా లేక రోడ్డు పోసిన గుత్తేదారుని నిర్లక్ష్య మా.... తేలాల్సి వుంది రోడ్డు విషయమై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ను కలసి ఫిర్యాదు చేయనున్నట్లు



గ్రామ మాజీ సర్పంచ్ తిక్కిశెట్టి ప్రసాద్ అన్నారు. అభివృద్ధి పనులను పరిశీలించడం కోసం వెళ్లిన ప్రతిచోట నాణ్యత ప్రమాణాలు పాటించాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అధికారులకు చెప్తున్నప్పటికీ పరిస్థితి ఇలా తయారవడం ఆందోళన కలిగిస్తుంది. పంచాయతీరాజ్ పెదదాం మండల ఏఈ ని ఈ సమస్య గురించి వివరణ అడిగేందుకు వార్తా ప్రభ ప్రతినిధి ప్రయత్నించగా ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదు. మహానుభావుడికి ఫోన్ లో వివరణ ఇచ్చేందుకు కూడా తీరిక లేదు. నాణ్యత ప్రమాణాలు లోపించిన విషయమై ఎంపీడీవోని వివరణ కోరగా ఆమె స్పందించారు. ఇంకా ఈ రోడ్డుకు సంబంధించి బిల్లు చేయలేదని క్వాలిటీ కంట్రోల్ అధికారులు చూడలేదని అన్నారు. నేను అడిగిన వివరణ కి ఆమె ఇచ్చిన సమాధానానికి ఎక్కడా పొంతన లేదు.

# అంచలంచలుగా ఎదిగిన గోపు సత్యనారాయణ

## నేడు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

**మచిలీపట్నం,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా కమిటీ ప్రమాణస్వీకారం శుక్రవారం నిమ్మకూరులో జరగనున్నది. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు పలువురు మంత్రులు, శాసనసభ సభ్యులు పాల్గొనున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ఆ పార్టీ కోసం అహరహం శ్రమించిన వారు ఎందరో ఉన్నారు. అందులో జిల్లా అధ్యక్షునిగా నియమింపబడిన గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన వారిలో గోపు సత్యనారాయణ ఉన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన గోపు సత్యనారాయణ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం బందరు మండలం కానూరు గ్రామానికి చెందిన



వారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన క్రియాశీలక సభ్యులుగా జాయిన్ అయ్యి అంచలంచలుగా ఎదిగి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుర్తింపు తెచ్చుకొని శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందనడానికి గోపు సత్యనారాయణ ఒక ఉదాహరణ. 9వ తరగతి వరకు చదువుకున్న సత్యనారాయణ వ్యవసాయం చేసుకుంటూ 1945 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కానూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ కానూరు టిడిపి అధ్యక్షునిగా పనిచేశారు. 1988లో కానూరు గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1989లో అప్పటి మల్లేశ్వర నియోజవర్గం టిడిపి సమన్వయ కమిటీ సభ్యునిగా, 1995లో కానూరు గ్రామపంచాయతీకి సర్పంచ్ గా రెండోసారి విజయం సాధించారు. 1996లో మచిలీపట్నం మండలం ఉపాధ్యక్షునిగా అదే సంవత్సరం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2006లో మచిలీపట్నం మండల తెలుగుదేశం పార్టీకి జడ్పీటీసీగా స్వల్ప ఓట్లు తేడాతో ఓడిపోయారు. అదే సంవత్సరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యునిగా 2015 వరకు రెండు దఫాలుగా మచిలీపట్నం మండలం పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. 2013లో కానూరు గ్రామం మహిళా రిజర్వేషన్ కారణంగా ఆయన భార్యను సర్పంచ్ గా పోటీ చేయించి గెలిపించారు. 2013 నుంచి 2018 వరకు జిల్లా టిడిపి కార్యనిర్వాహన కార్యదర్శిగా పనిచేశారు. 2016 - 17 వరకు మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పనిచేశారు. 2016లో మోపిదేవి మండలం పార్టీ పరశీలకునిగా 2019లో జిల్లా టిడిపి ఉపాధ్యక్షునిగా అదే సంవత్సరం పెడన నియోజవర్గ పార్టీ పరిశీలకునిగా పనిచేశారు 2020 నుంచి ఇప్పటివరకు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షునిగా గోపు సత్యనారాయణ పనిచేస్తూ వచ్చారు. తనకు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించడానికి ప్రధాన కారకులైన మంత్రి కొల్లు రవీంద్ర కు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుకు జిల్లా నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. బతికినంత కాలం తెలుగుదేశం పార్టీకే అంకితమై పని చేస్తానని అన్నారు.

# గ్రామసభలో పట్టాదారు పాస్ పుస్తకం పంపిణి



**మచిలీపట్నం,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** రీసర్వే పూర్తయిన హుస్సేనుపాలెం గ్రామంలో గురు వారం "మీ భూమి మీ హక్కు" గ్రామసభ నిర్వహించి, రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ , మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) , క్లస్టర్ ఇంచార్జీ తలారి సోమశేఖరం , క్లస్టర్ ఇంచార్జీ లంకె శేషగిరి , అరిశేపల్లి ఇంచార్జ్ అమ్మిరెడ్డి శివయ్య , లంకె హరికృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి కాటం మధు , కూటమి నాయకులు పాల్గొని రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా హుస్సేనుపాలెం రైతులు, ప్రజలు కొల్లురవీంద్ర కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించండి.... కటకం



**పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు పెడన మున్సిపల్ జనరల్ ఫండ్ తో పట్టణంలో గల స్థానిక 7వ వార్డు లోని శ్యామల హై స్కూల్ నుంచి భట్ట స్వాతి ఇంటి వద్ద వరకు అంచనా విలువ సుమారు లక్షలు 1.90 వేల రూపాయలతో కొత్తగా ఏర్పాటు చేయుచున్న సిమెంట్ రోడ్ పనులను పర్యవేక్షించిన సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ ఈ కార్యక్రమంలో ఏఈ కాగిత సీతారామాంజనేయులు వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులుపాల్గొన్నారు

# ఉపాధి'పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర - మండిపడ్డ శొంఠి నాగరాజు



**పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేశాయని పెడన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శొంఠి నాగరాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పెడన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉపాధి కార్మికులతో మాట్లాడారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ...ఉపాధి హామీని నీరుగార్చేందుకు ముందుగా పథకంగా మార్చడమే కాకుండా కొత్త నిబంధనలు విధించిందన్నారు. రాష్ట్రం నిధులివ్వకపోతే కేంద్రం కూడా ఈ పథకానికి నిధులివ్వదని, దీంతో ఈ పథకం మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న ఈ చర్యలను రాష్ట్రంలోని కూటమి పార్టీలు ప్రశ్నించకపోగా వారి కుట్రలో భాగస్వామ్యమవ్వడం దుర్మార్గమన్నారు. ఇలాంటి సమయంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం కార్మికులందరూ ఐక్యం కావాలని కేంద్రంపై పోరాటం చేయాలని కోరారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ ముందుంటుందన్నారు. ఈ విషయం పై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల మార్చి మొదటి రెండవ వారంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు కృష్ణాజిల్లా లోని అవనిగడ్డ మచిలీపట్నం పెడన నియోజకవర్గం ల్లో ఉపాధి శ్రామికులతో ముచ్చటంచి భవిష్యత్తులో జరగనున్న పరిణామాలు గురించి వివరించనున్నట్లు సొంటి నాగరాజ్ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సమావేశానికి తరలి వెళ్లిన సాగునీటి సంఘాల ప్రతినిధులు



**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** "మన నీరు ...మన భవిష్యత్తు" సాగునీటి సంఘాల పాత్ర . అంశం పై ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో అమరావతి, పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సాగునీటి సంఘాల ప్రతినిధులు తరలివెళ్లారు. జలవనరుల శాఖ ఎఈఈ రామ్ కుమార్ పర్యవేక్షణలో చల్లపల్లి ఇరిగేషన్ కార్యాలయం వద్ద డిసి చైర్మన్ నిధమానూరి దిలీప్ కుమార్ జెండా ఊపి ప్రత్యేక బస్సును ప్రారంభించారు.

# 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

- దృష్టిలోపం ఉన్న 30 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ



**నందిగామ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక అనాసాగరంలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 250విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,దృష్టి లోపం ఉన్న 30మంది బాలబాలికలకు కళ్ళజోళ్ళ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏరియా హాస్పిటల్ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ , మీట్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమీల, హై స్కూల్ హెడ్ మాస్టర్, అనసాగరం తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ,ఇంటిమల ఆనంద్, జనసేన పార్టీ నాయకులు కొట్టే బద్రి , రామిరెడ్డి రమేష్ , మెల్లెంపూడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నేత రిపోర్టర్ బంటు రాజు కు మాతృవియోగం





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** సీనియర్ రిపోర్టర్ బంటు రాజు మాతృమూర్తి అంత్యక్రియలో పాల్గొన్న బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. శ్రద్ధాంజలి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు. నివాళి అర్పించిన వారిలో బీసీ కులాల ఐక్యవేదిక ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి మరియు ప్రజా ప్రతినిధులు పాత్రికేయ సోదరులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి తెలివారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కీర్తి

**కంకిపాడు / పెనమలూరు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా తిరుపతి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్టియం 2025 - 26 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. గుడ్లవల్లేరు ఏ ఏ ఎస్ ఎం పాలిటెక్నిక్ కళాశాల తరపు నుంచి వాలీబాల్ పోటీల్లో కంకిపాడు కు చెందిన టీడీపీ నేత కాకుమాను రమేష్ కుమార్తె గుణకీర్తిచౌదరి ప్రతిభను కనబరిచింది.



గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో పాలిటెక్నిక్ చదువుతుంది. జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో కాలేజీ తరపున వాలీబాల్ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించి ప్రతిభ కనబరిచింది. కంకిపాడుకు చెందిన పలువురు గుణ కీర్తికి అభినందనలు తెలియజేశారు.

# లక్ష్మీపురం పిఎసిఎస్ డైరెక్టర్ గా కాజ వీర మణికంఠ నియామకం. ..

**కృత్తివెన్ను,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( పిఎసిఎస్) డైరెక్టర్ గా లక్ష్మీపురం గ్రామానికి చెందిన జనసైనికుడు కాజా వీర మణికంఠను జనసేన పార్టీ నియమించింది ప్రస్తుతం ఆయన కృత్తివెన్ను జనసేన మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. మణికంఠ నియామకంపై



కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి మణికంఠ పార్టీ బలోపేతానికి చేసిన సేవలు గుర్తించి జన సైనికులు జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఫలితం ఖచ్చితంగా వస్తుందని, మణికంఠ చేసిన సేవలను గుర్తించే పార్టీ ఈ బాధ్యతలు అప్పగించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనకు కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు మణికంఠ కృతజ్ఞతలు తెలియజేశారు....

# నెయ్యి కల్తీ కేసులో వైసీపీకి సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదు - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ కేసులో వైసీపీకి సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కూటమి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. మత విశ్వాసం సున్నితమైన సమస్య అని... ఈ విషయాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు.

**చాలా అపచారాలు జరిగాయి - డిప్యూటీ సీఎం పవన్..** "2019 నుండి 2024 వరకు వైసీపీ పాలనలో చాలా అపచారాలు జరిగాయి. మతం పరంగా మాట్లాడటానికి సున్నితమైన అంశాలు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండో నెలల్లో ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందడానికి అవసరం ఏముంటుంది.

# గోసంరక్షణకు 15 వేల116/- రూపాయలు విరాళం...

**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో ని గో సంరక్షణకు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం మరియు గ్రామ వాస్తవ్యులు ఎస్ కె బాజీ బాబా, షాజనా బేగం దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో గో సంరక్షణకు 15,116 రూపాయలు విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ కు అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు...



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188